నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 25-6-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 267 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ఈ నెల 28న పీవీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్ , జూన్ 24: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఖ్యాతిని జాతికి చాటిచెప్పేలా తెలంగాణ సర్కారు శతజయంతి ఉత్సవాలు కొనసాగిస్తుండడం తెలిసిందే. తాజాగా హైదరాబాదు నగరంలోని హుస్సేన్ సాగర్ తీరంలో నెక్లెస్ రోడ్డు వద్ద పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ నెల 28వ తేదీన పీవీ జయంతి సందర్భంగా సీఎం కేసీఆర్ విగ్రహావిష్కరణ చేయనున్నారు.

ఈ విగ్రహం ఎత్తు 26 అడుగులు కాగా.. 2 టన్నుల బరువు ఉంటుంది. దీన్ని రూ.27 లక్షల వ్యయంతో రూపొందించారు. ఈ విగ్రహం తయారీలో పలు లోహాలను ఉపయోగించారు. కాగా, పీవీ విగ్రహం ఏర్పాటు చేస్తున్న నెక్లెస్ రోడ్డు పేరు మార్చారు. ఇకపై నెక్లెస్ రోడ్డును పీవీ నరసింహారావు మార్గ్ గా పిలవనున్నారు. పీవీ విగ్రహం నెలకొల్పే ప్రాంతం చుట్టూ అర ఎకరం మేర అందంగా ముస్తాబు చేయనున్నారు.

డిజిటల్ గేమింగ్‌కు తగినంతముడిపదార్థం, సాధికారితలు భారతదేశానికి ఉన్నాయి: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 24:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర 'టాయికథన్-2021' లో పాలుపంచుకొన్న వారితో గురువారం నాడు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా సంభాషించారు. ఈ సందర్భం లో కేంద్ర మంత్రులు శ్రీ పీయూష్ గోయల్, శ్రీ సంజయ్ ధోత్రే లు కూడా పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఈ సందర్భం లో మాట్లాడుతూ, గడచిన అయిదారు సంవత్సరాలు గా హ్యాకథన్ ల వేదిక ద్వారా యువత ను దేశ కీలక సవాళ్ళ తో జతపరచడమైంద న్నారు. దీని వెనుక ఉన్న ఆలోచన దేశం శక్తియుక్తుల ను ఒక చోటు కు తీసుకువచ్చి వాటికి ఒక మార్ధమాన్ని అందించడం అనేదే అని ఆయన చెప్పారు.

బాలల కు ప్రథమ మిత్రులు అనే విషయం లో ఆటవస్తువుల కు ఉన్న ప్రాముఖ్యానికి తోడు ఆట బొమ్మల మరియు గేమింగ్ తాలూకు ఆర్థిక అంశాల ను కూడా ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. దీనిని 'టాయికానమి' అంటూ ఆయన అభివర్ణించారు. ప్రపంచ ఆటవస్తువుల బజారు విలువ దాదాపు 100 బిలియన్ డాలర్లు గా ఉంటే ఆ విపణి లో భారతదేశం వాటా కేవలం సుమారు 1.5 శాతం వాటానే అన్నారు. భారతదేశం తనకు కావలసిన ఆటవస్తువుల లో దాదాపుగా 80 శాతం దిగుమతి చేసుకొంటోందన్నారు. అంటే, కోట్ల కొద్దీ రూపాయలు దేశం నుంచి బయటకు పోతున్నాయన్న మాట. ఇది మారవలసిన అవసరం ఎంతో ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సంఖ్యల ను మించి, సమాజం లో అత్యంత అవసరమైనటువంటి వర్గాల కు అభివృద్ధి ని, వృద్ధి ని అందించే సామర్థ్యం బొమ్మల తయారీ రంగానికి ఉందని శ్రీ నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆటబొమ్మల తయారీ పరిశ్రమ తనకంటూ ఒక చిన్నతరహా పరిశ్రమ ను, గ్రామీణ జనాభా, దళితులు, పేద లు, ఆదివానీలతో కూడినటువంటి చేతివృత్తుల వారిని ఏర్పరచుకొందన్నారు. ఈ రంగం లో మహిళల పాత్ర ను గురించి ప్రధాన మంత్రి ప్రత్యేకం గా ప్రస్తావించారు. ఈ వర్గాల వారికి ప్రయోజనాల ను చేరువ చేయడం కోసం మనం స్థానికం గా రూపుదిద్దుకొనే ఆటబొమ్మల కు వత్తాసు పలకవలసి వుందన్నారు. భారతీయ ఆటవస్తువులు ప్రపంచ స్థాయిలో పోటీ ని ఇచ్చేదిగా తయారు కావాలంటే కొత్త కొత్త రకాల నమూనాలు, ఆర్థిక సహాయం అవసరమని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. నూతన ఉపాయాల కు బీజం వేయాలని, నవీన స్టార్ట్-అప్స్ ను ప్రోత్సహించాలని, సాంప్రదాయక ఆటవస్తువుల తయారీదారుల కు సరికొత్త సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటు లోకి తీసుకు రావాలని, అంతే కాకుండా కొత్తగా బజారు ను ఏర్పరచాలన్నారు. 'టాయికథన్' వంటి కార్యక్రమాల వెనుక ఉన్న ప్రేరణ ఇదేనని ప్రధాన మంత్రి అన్నారు.ఇంటర్ నెట్ అందదండలు ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాల సంఖ్య లో వృద్ధి, చౌక డేటా లను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి, భారతదేశం లో వర్చువల్, డిజిటల్, ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా గేమింగ్ అవకాశాల ను అన్వేషించాలని పిలుపునిచ్చారు. బజారు లో అందుబాటు లో ఉన్న ఆన్ లైన్ గేమ్స్, డిజిటల్ గేమ్స్ చాలా వరకు భారతీయత పై ఆధారపడి లేకపోవడం, ప్రస్తుతం ఉన్నటువంటి ఆటల లో చాలా వరకు ఆటలు హింస ను పెంచడం, మానసిక వత్తిడి కి కారణం కావడం విచారకరమన్నారు. భారతదేశం శక్తి సామర్థ్యాలు, భారతదేశ కళ, సంస్కృతి, సమాజాన్ని గురించి తెలుసుకోవాలని ప్రపంచం కోరుకుంటోందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. ఈ విషయం లో ఆటవస్తువులు ఒక ప్రముఖ పాత్ర ను పోషించగలుగుతాయని ఆయన అన్నారు. డిజిటల్ గేమింగ్ లో రాణించడానికి భారతదేశం వద్ద యోగ్యత, చాలినంత సరకు ఉన్నాయి అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. భారతదేశం వర్తమాన సామర్థ్యాన్ని, భారతదేశం ఉపాయాల ను గురించిన వాస్తవ చిత్రణ ను ప్రపంచానికి వెల్లడి చేయవలసిన బాధ్యత విషయం లో జాగరూకత తో ఉండాలి అని యువ నూతన ఆవిష్కర్తలు, స్టార్ట్-అప్ లకు శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

భారతదేశాని కి స్వాతంత్ర్యం వచ్చి 75వ వార్షికోత్సవం దగ్గర పడుతున్న వేళ, ఆ సందర్భం ఆటవస్తువుల తయారీ పరిశ్రమ లోని నూతన ఆవిష్కర్తల కు, పరిశ్రమ లోని సృజనశీలుర కు ఒక గొప్ప అవకాశం అని ప్రధాన మంత్రి అన్నారు. మన స్వాతంత్ర్య పోరాటం తాలూకు అనేక సంఘటనల ను, మన స్వాతంత్ర్య యోధుల గాథల ను, వారి పరాక్రమాన్ని, వారి నాయకత్వాన్ని ఆధారం చేసుకొని గేమింగ్ కాన్ సెప్టుల ను రూపొందించవచ్చు. 'జానపద కథల ను భవిష్యత్తు కాలం తో జతపరచడం' లో ఈ నూతన ఆవిష్కర్తల కు ఒక పెద్ద పాత్ర ఉంది అని ఆయన చెప్పారు. 'మనసు ను లగ్నం చేసే, వినోదాన్ని అందించే, చదువులు చెప్పే' ఆసక్తిదాయకమైనటువంటి, పరస్పర అన్యోన్యాన్ని పెంచేటటువంటి ఇంటరాక్టివ్ గేమ్స్ ను రూపొందించవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు.

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు.. వారంరోజుల్లో లే అవుట్లలో పనులు..

అమరావతి, జూన్ 24:పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా ఏర్పాటవుతున్న కాలనీలను మంచి ప్రమాణాలున్న ఆవాసాలుగా తీర్చిదిద్దాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన నీళ్లు, కరెంటు సౌకర్యాలు ఏర్పాటులో ఏమైనా సమస్యలు ఉంటే శరవేగంగా పరిష్కరించాలని తెలిపారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం(గృహనిర్మాణశాఖ)పై ముఖ్యమంత్రి జగన్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతి, జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక, టిడ్కో ఇళ్లపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు. ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు.

కాలనీల్లో మ్యాపింగ్, జియో ట్యాగింగ్, జాబ్‌కార్డుల జారీ, రిజిస్ట్రేషన్ పనులు అన్నిచోట్ల దాదాపుగా పూర్తికావొచ్చాయని అధికారులు తెలిపారు. 3.03 లక్షల ఇళ్లు ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఏపీలో జులై 10 కల్లా మొత్తం 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఆప్షన్‌లో భాగంగా ప్రభుత్వం కట్టే ఇళ్లు శ్రావణ మాసం ప్రారంభంకాగానే మొదలుపెడతామని అధికారులు తెలిపారు. జూన్ 2022 నాటికల్లా మొదటి విడత ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. నాణ్యత నిర్ధారణ కోసం ఇంజనీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఐఐటీలు ఇతర సంస్థల సహకారంతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. అలాగే లే అవుట్ల వద్ద నీటి సదుపాయం, తదితర మౌలిక వసతుల కల్పనపైనా సీఎం సమీక్షించారు. రూరల్, అర్బన్ కలిపి 9,024 లే అవుట్లలో తాగునీరు, కరెంటు సదుపాయాలపై సీఎం సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వారంరోజుల్లో అన్ని లే అవుట్లలో పనులు పూర్తికావాలన్నారు. ఇళ్ల నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని రవాణా ఛార్జీలు సహా ఇతరత్రా రేట్లు అమాంతంగా పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రూ.34వేల కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం అన్నది ఒక కల అని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రంలోకాని, దేశంలోకాని మౌలిక సదుపాయాల కల్పనకు ఇలా ఖర్చు చేసిన దాఖలాలు లేవని చెప్పారు. ఇంత పెద్ద లక్ష్యాన్ని గతంలో ఎవరూ ఆలోచన చేయలేదన్న సీఎం..దేవుడి దయ వల్ల ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అవినీతికి తావుండకూడదని, నాణ్యతకు పెద్ద పీట వేయాలని స్పష్టం చేశారు. మనసా, వాచా, కర్మేణా ఈ పనుల పట్ల అధికారులు అంకితభావాన్ని ప్రదర్శించాలని తెలిపారు. అప్పుడే ఈ కార్యక్రమాన్ని చేయగలుగుతామని అభిప్రాయపడ్డారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన కూడా గతంలో ఎవరూ చేయలేదన్నారు. దీన్ని నిజం చేయాలని తాను తపన పడుతున్నానని చెప్పారు. నా కల నిజం కావాలంటే మీ అందరి సహకారం కావాలన్నారు.

"నా కల మీ అందరి కల కావాలి. మనందరి కల పేదవాడి కల కావాలి. అప్పుడే ఈ కార్యక్రమం సాకారమవుతుంది. పేదవాడికి అత్యుత్తమ జీవన ప్రమాణాలు అందించాలన్నది మన లక్ష్యం.

దేశం మొత్తం మనవైపు చూస్తోంది. పేదలందరికీ ఇళు పథకం ద్వారా ఏర్పాటవుతున్న కాలనీలను మురికివాడలుగా కాదు, పేదవాళ్లకు మంచి ప్రమాణాలున్న ఆవాసాలుగా తీర్చిదిద్దాలి. దీనికి పై స్థాయి నుంచి కిందిస్థాయి అధికారి వరకూ సంకల్పంతో ముందుకు సాగాలి. అవినీతికి తావులేని, నాణ్యతతో కూడిన పనులు చేయాలి. నాణ్యతపై ఫిర్యాదులు, సలహాలకు ఒక ప్రత్యేక నెంబరు ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించి ప్రతి లేఅవుట్‌లో ఒక బోర్డు ఏర్పాటు చేయాలి. దీని ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై కూడా ఎప్పటికప్పుడు సమీక్షించాలి" అని సీఎం జగన్ అధికారులకు స్పష్టం చేశారు.

అన్నదాతలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు - ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ, జూన్ 24: తెలుగు రాష్ట్రాల్లోని అన్నదాతలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ట్వీట్ చేశారు. వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ ప్రకృతిని దైవంగా భావించి భూమిని పూజించే సంప్రదాయం మనది అని ట్వీట్‌లో పేర్కొన్నారు. వర్ష ఋతువు ఆరంభమయ్యే జ్యేష్ఠ పౌర్ణమి నాడు భూమిని పూజించడమే గాక వ్యవసాయానికి ఆధారమైన పశు సంపద రోగాల బారిన పడకుండా పలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తారు అని తెలిపారు.

మా చిన్నతనంలో ఏరువాక పౌర్ణమిని ఊరంతా పండుగలా జరిపేవారు అని వెంకయ్య నాయుడు గుర్తు చేసుకున్నారు. భారతీయ సంప్రదాయం ప్రతి పనిని యజ్ఞంగానే భావించింది. అందుకే ఏరువాక సైతం రైతులకు సంప్రదాయ ఉత్సవమైంది. వేల ఏళ్ళుగా సాగుతున్న ఇలాంటి సంప్రదాయాల గురించి యువత తెలుసుకుని రైతన్నల శ్రమశక్తిని గౌరవించుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు.

కొత్త మెడికల్, నర్సింగ్ కాలేజీలకు పోస్టులు మంజూరు

హైదరాబాద్ , జూన్ 24: రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపిన కొత్త మెడికల్, నర్సింగ్ కాలేజీలకు పోస్టులు మంజూరయ్యాయి. ఒక్కో కాలేజీకి 1,001 పోస్టుల చొప్పున ఏడు మెడికల్ కాలేజీలకు 7,007 పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్లు, వైద్యులు, టెక్నిషీయన్లు, ఫార్మసిస్టులు, ఇతర పోస్టులు మంజూరు అయ్యాయి. 13 కొత్త వాటితో పాటు జగిత్యాల, గాంధీ నర్సింగ్ కాలేజీలకు కూడా పోస్టులు మంజూరు చేసింది ప్రభుత్వం. ఒక్కో నర్సింగ్ కాలేజీకి 48 చొప్పున 720 పోస్టులు మంజూరయ్యాయి.

మహబూబాబాద్, నంగారెడ్డి, జగిత్యాల, నాగర్‌కర్నూలు, వనపర్తి, కొత్తగూడెం, మంచిర్యాలలో నూతనంగా మెడికల్ కాలేజీల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే. తెలంగాణ రాకముందు ఇక్కడ కేవలం 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత 5 కొత్త కాలేజీలు ఏర్పాటు చేశారు. తాజాగా మరో 7 కాలేజీల నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో.. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల సంఖ్య 16 కు చేరింది

తెలంగాణలో కొత్తగా 1088 కరోనా కేసులు

హైదరాబాద్ , జూన్ 24:తెలంగాణలో కరోనా కేసులు మరిన్ని తగ్గాయి. తాజాగా గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 1,088 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. అలాగే కరోనా కారణంగా మరో 9 మంది మృతి చెందారు. అలాగే గడిచిన 24 గంటల్లో 1511 మంది కరోనా నుంచి కోలుకున్నారు. తాజా గణాంకాల ప్రకారం మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 6,17,776కు చేరింది. అలాగే డిశ్చార్జ్ అయిన వారి కేసుల సంఖ్య 5,98,139కి చేరింది.

ఇక కరోనా కారణంగా మొత్తం 3,607 మంది మృతి చెందారు. ప్రస్తుతం రాష్ట్రంలో 16,030 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గడిచిన 24 గంటల్లో 1,19,466 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

మినీ ఇండియాగా శ్రీరామ కాలనీ : మంత్రి సబిత

రంగారెడ్డి, జూన్ 24:: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నదని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మంత్రి జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17,18, 19 వార్డులలో రూ. కోటి 39 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మిషన్‌భ గీరథ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. ఇక్కడి శ్రీరామకాలనీలో ప్రత్యేక పరిస్థితి ఉంటుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ప్రజలు శ్రీరామకాలనీలో ఉంటున్నారన్నారు.

మినీ ఇండియా అని హైదరాబాద్‌ను అంటాం. అలాగే శ్రీరామకాలనీ కూడా మినీ ఇండియాగా మారిందన్నారు. ఇతర రాష్ట్రాల వారు మన మీద నమ్మకం, విశ్వాసంతో ఇక్కడికి వచ్చి స్థిర నివాసం ఏర్పర్చుకుంటున్నారని తెలిపారు. అందరికి మౌలిక వసతుల కల్పించే బాధ్యత మనపై ఉందన్నారు. జనాభాకు అనుగుణంగా రూ. 64 లక్షలతో ట్యాంకును నిర్మించామని పేర్కొన్నారు.

100 గజాల లోపు ఉన్న వారికి రూ.1కే కనెక్షన్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎలాంటి అవినీతి జరగకుండా కౌన్సిలర్లు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అవినీతికి ఆస్కారం లేని పాలన సాగిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

జమ్మూకశ్మీర్ నేతలతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూన్ 24:ప్రధాని మోదీతో జమ్మూకశ్మీర్‌కు చెందిన నేతలు ఇవాళ సమావేశం అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరుగుతున్నది. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఈ భేటీ జరగడం విశేషం. జమ్మూకశ్మీర్‌లో రాజకీయ సుస్థిరతను తీసుకురావాలన్న ఉద్దేశంతో సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఆ రాష్ట్రానికి చెందిన నలుగురు మాజీ సీఎంలతో పాటు మొత్తం 14 మంది నేతలు మీటింగ్‌కు హాజరయ్యారు. ప్రధాని మోదీతో పాటు హోంశాఖ మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. మాజీ సీఎంలు ఫారూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, గులాం నబీ ఆజాద్‌లు ఓపెన్ మైండ్‌తో మీటింగ్‌కు హాజరైనట్లు తెలిపారు.

జమ్మూకశ్మీర్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన నేపథ్యంలో.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొత్త నియోజకవర్గాల ఏర్పాటు కోసం డీలిమిటేషన్ చేపట్టాలన్న ఆలోచనలు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తిరిగి ఇచ్చేందుకు కేంద్రం సానుకూలంగా ఉన్నా.. అది ఎప్పుడన్న విషయం ఇంకా అస్పష్టంగానే ఉంది. ప్రధాని ముందు తన డిమాండ్లను ఉంచిన తర్వాత మీడియాతో మాట్లాడనున్నట్లు ఫారూక్ అబ్దుల్లా తెలిపారు. మహమ్మారి కరోనా నేపథ్యంలో ఉగ్రవాదం అదుపులో ఉందని, ఈ సందర్భంగా రాజకీయ ప్రక్రియను మొదలుపెట్టాలని భావిస్తున్నట్లు ఇటీవల కేంద్ర హోంశాఖ చెప్పింది.

రాయలసీమ ప్రాజెక్టు పనులు ఆపండి : కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్

హైదరాబాద్ , జూన్ 24: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ప్రభుత్వం రాసిన లేఖకు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు స్పందించింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు తక్షణమే ఆపాలంటూ ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) గత ఫిబ్రవరిలో ఇచ్చిన ఆదేశాలలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టవద్దని స్పష్టంగా చెప్పారని కృష్ణా నది యాజమాన్య బోర్డు లేఖలో ప్రస్తావించింది.

కేఆర్ఎంబీ నిపుణుల కమిటీ పర్యటనకు ఏపీ ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ఫిర్యాదు చేసింది. అయితే డీపీఆర్‌లు సమర్పించి ఆమోదం పొందే వరకు రాయలసీమ ఎత్తిపోతల పనులు ముందుకు వెళ్లొద్దు అని ఏపీ ప్రభుత్వానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు స్పష్టం చేసింది.

పూర్వ ప్రధాని కీ॥ శే॥ పీ.వీ.నరసింహారావుగారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా

వూసల ఎడ్యుకేషనల్ & వెల్ఫేర్ సొసైటీ (రి.నం. 702/2008) మరియు

శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో

"తెలుగుతేజం పీ.వి. నరసింహారావు" సీసపద్యకావ్యం ఆవిష్కరణ మరియు అంకితోత్సవం

వేదిక - ప్రపంచరికార్డు సాధించిన శ్రీ త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావేదిక

సమయం - ది 30-6-2021 బుధవారం సా॥5 గం॥

కృతి భర్త



డా॥ కె.వి.రమణాచారిగారు
(రి)ఐ.ఏ.ఎస్. ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారులు

కావ్యనాయకుడు

కీ॥శే॥పి.వి.నరసింహారావుగారు
పూర్వప్రధాని

కృతి కర్త

డా॥ వూసల రజనీగంగాధర్
పీవీ స్మారక లెజండరీ పురస్కార గ్రహీత

సభాధ్యక్షులు



శ్రీ పాత్తూరు సుబ్బారావుగారు
(సాహితీకిరణం సంపాదకులు)

ముఖ్యఅతిథి

శ్రీ ఓలేటి పార్వతీశంగారు
(విశ్రాంత కార్యనిర్వహణాధికారి దూర దర్శన్)

విశిష్టఅతిథి

శ్రీ కళా జనార్ధన మూర్తిగారు
(శ్రీత్యాగరాయగానసభ అధ్యక్షులు)

ఆత్మీయ అతిథులు

శ్రీ బైస దేవదాసుగారు
(నేటినిజం పత్రిక సంపాదకులు)

శ్రీ బంగారు వి.బి.ఆచార్యులుగారు
(రచయిత సాహితీ విమర్శకులు)

ప్రధాన వక్త

శ్రీమరుమాముల దత్తాత్రేయశర్మగారు
(విశ్రాంత ప్రధానాచార్యులు)



కవిసమ్మేళన నిర్వహణ, స్వాగత వచనం.
వందన సమర్పణ - శ్రీ పెద్దూరి వెంకటదాసుగారు

కవిసమ్మేళనంలో పాల్గొను కవులు-శ్రీయుతులు గోవర్ధనం రాఘవాచార్యులు, సుతారపు వెంకటరమణ, నోరి రాజేశ్వరరావు బాలగంగాధరయ్య, డి. దైవాటీనం, అనుముల ప్రభాకరాచారి, ఎన్ శివప్రసాద్, బోనాల ప్రకాష్, చక్రవర్తి, మోహనకృష్ణ గజవెల్లి, అరుణకుమారి, నన్నపురాజు విజయశ్రీ, ఉన్న విజయలక్ష్మి, శిష్టా, మాదవి.

సంయమనం, సమయపాలన మన సంస్కృతిలో ప్రథమస్థానం. ధన్యవాదాలు.

సాహితీ నమస్సులతో

డా॥ వూసల రజనీగంగాధర్ దంపతులు మరియు

కుటుంబ సభ్యులు.

కోవాగ్జిన్‌కు పూర్తిస్థాయి లైసెన్స్ ఇచ్చేందుకు అంగీకరించని డీసీజీఐ

న్యూఢిల్లీ, జూన్ 24:భారత్ బయోటెక్ కంపెనీ తయారుచేసిన కోవాగ్జిన్‌కు మరోసారి చుక్కెదురైంది. కోవాగ్జిన్‌కు పూర్తి స్థాయి లైసెన్స్ ఇచ్చేందుకు డీసీజీఐ అంగీకరించలేదు. మరింత క్లినికల్ ట్రయల్స్ డేటా కావాలని భారత్ భారత్ బయోటెక్‌కు డీసీజీఐ తెలిపినట్లు సమాచారం. దీంతో ఫుల్‌లైసెన్స్ పర్మిషన్ ఇచ్చేందుకు మరో ఏడాది సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది. అంతేకాకుండా కోవాగ్జిన్‌ను గర్భిణీలకు వాడొద్దని డీసీజీఐ తెలిపింది.

ఇక ప్రస్తుతం అత్యవసర వినియోగం కింద కోవాగ్జిన్ వినియోగిస్తున్నారు. ?కాగా, తాజాగా 77.8శాతం సమర్థత ఉందంటూ డీసీజీఐకి కొవాగ్జిన్ డేటా ఇచ్చింది. మూడో దశ ప్రయోగాలను 25,800 మందిపై చేసిన భారత్ బయోటెక్ సంస్థ తన డేటాను డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) అనుమతి కోసం పంపించిన సంగతి తెలిసిందే. ఇక ఈ విషయంపై ఇప్పటి వరకు భారత్ బయోటెక్ స్పందించలేదు. ఇప్పటికే అమెరికాలో కోవాగ్జిన్ సరఫరాకు యూఎస్ఎఫ్‌డీఏ అంగీకరించని సంగతి తెలిసిందే.

ఎస్ఈసీగా నీలం సాహ్ని నియామకంపై పిటిషన్ ఉపసంహరణ!

న్యూఢిల్లీ, జూన్ 24:ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్‌గా నీలం సాహ్ని నియామకాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటీషన్‌ను డిస్పోజ్ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు ఆయన తరఫున న్యాయవాది కోర్టుకి తెలిపారు. పూర్తి పత్రాలతో మరోసారి వ్యాజ్యం దాఖలుకు పిటిషనర్ అనుమతి కోరగా.. ఇందుకు హైకోర్టు అంగీకరించింది. దీంతో పిటిషన్ డిస్పోజ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

కాగా, ఎస్ఈసీగా నీలంను కొనసాగించడాన్ని చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధమైనదిగా ప్రకటించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్‌లు దాఖలైన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అర్థం చేసుకోకుండా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించారని, తద్వారా రూ. 160 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పిటిషన్ లో ఆరోపించారు. ఆ సొమ్మును ఆమె నుంచే రాబట్టాలని పిటిషనర్ కోర్టును కోరారు. అయితే పూర్తి వివరాలు లేకుండానే పిల్ వేశారంటూ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. దీంతో పూర్తి పత్రాలతో మరోసారి పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని పిటిషనర్ కోరారు. ఆయన అభ్యర్థనను హైకోర్టు అంగీకరించింది.

పేదలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం

మహబూబాబాద్, జూన్ 24::నిరు పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం కేసముద్రంలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా విపత్తు సమయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆపడం లేదన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ హాస్పిటల్స్‌కు దీటుగా పైసా ఖర్చు లేకుండా అన్ని రకాల పరీక్షలు చేస్తూ మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు.

తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్ర మోహన్, జెట్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, నారాయణ రావు, దామరకొండ ప్రవీణ్, నజీర్ అహ్మద్, బట్టు శ్రీను, కముటం శ్రీను, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సత్వర వ్యాక్సినేషన్‌కు సహకారం : పార్టీ శ్రేణులకు సోనియా పిలుపు

న్యూఢిల్లీ, జూన్ 24:వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తిస్థాయిలో సాగేలా పార్టీ క్రియాశీలక పాత్ర పోషించాలని కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ గురువారం పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. కరోనా వ్యాక్సిన్ తీసుకునేందుకు ఎవరైనా వెనకాడితే వారికి నచ్చచెప్పాలని సూచించారు. థర్డ్ వేవ్ తలెత్తితే ఎదుర్కొనేందుకు దేశం సంసిద్ధంగా ఉండాలని మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు సానుకూల చర్యలు చేపట్టాలని కోరారు. పలు రాష్ట్రాల పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను ఉద్దేశించి ఆమె మాట్లాడారు.

ఈ ఏడాది చివరికి దేశ జనాభాలో 75 శాతం మందికి రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తయ్యేలా ప్రభుత్వంపై పార్టీ శ్రేణులు ఒత్తిడి పెంచాలని సోనియా పిలుపు ఇచ్చారు. వ్యాక్సిన్ల సరఫరాపైనే సత్వర వ్యాక్సినేషన్ ఆధారపడినా కేంద్రంపై ఒత్తిడి పెంచడం కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ ఒత్తిడితోనే దేశవ్యాప్తంగా ఉచిత వ్యాక్సినేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. వ్యాక్సిన్ పట్ల ప్రజల్లో విముఖతను పోగొట్టడంతో పాటు వ్యాక్సిన్ వృధాను అరికట్టాలని సోనియా కాంగ్రెస్ శ్రేణులను కోరారు.

సెంట్రల్ రైల్ సైడ్ వేర్ హౌస్ కంపెనీ లిమిటెడ్ (సిఆర్ డబ్ల్యుసి) ని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సిడబ్ల్యుసి) తో విలీనం చేసేందుకు అమోదం

న్యూఢిల్లీ, జూన్ 24:'కనీస స్థాయి ప్రభుత్వం, గరిష్ఠ స్థాయి పాలన" కు తావు ఇవ్వాలి అంటూ ప్రధాన మంత్రి చేసిన సూచన ను అమలు చేసే దిశ లో ముందుకు సాగుతూ, వ్యాపారం చేయడం లో సౌలభ్యాన్ని పెంచేందుకు, ప్రభుత్వ రంగ సంస్థల లో ప్రైవేటు రంగం తాలూకు దక్షత ను ఉపయోగించుకొనేందుకు ఉద్దేశించిన మరొక చర్య లో భాగం గా, 'సెంట్రల్ రైల్ సైడ్ వేర్ హౌస్ కంపెనీ లిమిటెడ్' (సిఆర్‌డబ్ల్యుసి) ను ఆ సంస్థ యొక్క హోల్డింగ్ ఎంటర్‌ప్రైజ్ అయినటువంటి 'సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేశన్' (సిడబ్ల్యుసి) తో విలీనం చేయడానికి, అలాగే సిఆర్‌డబ్ల్యుసి తాలూకు అన్ని ఆస్తుల ను, అప్పుల ను, హక్కుల ను, బాధ్యత లను సిడబ్ల్యుసి కి బదలాయించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సిఆర్‌డబ్ల్యుసి ఒక మిని-రత్న రెండో కేటగిరీ కి చెందిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ. సిఆర్‌డబ్ల్యుసి ని 1956 నాటి కంపెనీల చట్టం ప్రకారం 2007వ సంవత్సరం లో ఏర్పాటు చేయడమైంది. ఈ విలీనం రెండు కంపెనీ లు నిర్వహిస్తున్నటువంటి వేర్ హౌసింగ్, హ్యాండ్ లింగ్, రవాణా ల వంటి సమానమైన విధుల ను కలిపివేయడం తో పాటు వాటి దక్షత ను పెంచడం, సామర్థ్యాన్ని వీలైనంత ఎక్కువ స్థాయి లో వినియోగించుకోవడం, పారదర్శకత్వాని కి పెద్దపీట వేయడం, జవాబుదారుతనాన్ని పెంపొందించడం, ఆర్థిక పరమైన మిగులు కు పూచీ పడటానికి తోడు గా కొత్త వేర్ హౌసింగ్ సదుపాయాల ను ఏర్పాటు చేయడానికి రైల్వే సైడింగు ను ఉపయోగించుకోవడానికి కూడా తోడ్పడనుంది.కార్పొరేట్ కార్యాలయం కిరాయి, ఉద్యోగుల జీతం, ఇతర పాలన సంబంధిత వ్యయాల లో ఆదా వల్ల రైల్ సైడ్ వేర్ హౌస్ కాంప్లెక్సు (ఆర్‌డబ్ల్యుసి)ల నిర్వహణ వ్యయం 5 కోట్ల రూపాయల మేరకు తగ్గిపోగలదన్న అంచనా ఉంది. ఆర్‌డబ్ల్యుసి ల సామర్థ్య వినియోగం సైతం మెరుగు పడనుంది. ఎలాగంటే సిడబ్ల్యుసి కి ప్రస్తుతం ఆ సంస్థ నిలవ చేస్తున్న సిమెంటు, ఎరువులు, చక్కెర, ఉప్పు, సోడా ల వంటి వస్తువులే కాకుండా వేరే సరకుల ను కూడా దాచి ఉంచ? సామర్థ్యం లోనూ వృద్ధి కి వీలు ఏర్పడుతుంది. గూడ్స్-షెడ్ ఉన్న ప్రదేశాల కు దగ్గర లో కనీసం మరొక 50 రైల్ సైడ్ వేర్ హౌసుల ను ఏర్పాటు చేసేందుకు ఈ విలీనం తోడ్పడనుంది. దీని తో నైపుణ్యం కలిగిన శ్రామికుల విషయం లో అయితే 36,500 పని దినాల కు సమానమైన ఉద్యోగ అవకాశాల ను, నైపుణ్యం లేని శ్రామికుల విషయం లో అయితే 9,12,500 పని దినాల కు సమానమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న అంచనా ఉంది. నిర్ణయం జరిగిన నాటి నుంచి 8 నెలల లోపల ఈ విలీనం తాలూకు మొత్తం ప్రక్రియ పూర్తి అవుతుందన్న ఆశ ఉంది.

వ్యవసాయ ఉత్పత్తుల ను, తత్సంబంధమైనటువంటి కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన కొన్ని ఇతర వస్తువుల ను భండారాగారం లో ఉంచాలన్న ఉద్దేశం తోను, వేర్ హౌసింగ్ కార్పొరేశన్ లను క్రమబద్ధీకరించాలన్న ఉద్దేశం తోను 1957వ సంవత్సరం లో సిడబ్ల్యుసి ని స్థాపించడం జరిగింది. ఇది ఒక మిని రత్న కేటగిరి-ఎ కు చెందిన సిపిఎస్ఇ. లాభాలను ఆర్జిస్తున్న పిఎస్ఇ అయిన సిడబ్ల్యుసి ని 100 కోట్ల రూపాయల అధీకృత మూలధనం తో, 68.02 కోట్ల రూపాయల చెల్లించిన మూలధనం తో నెలకొల్పడమైంది. రైల్ సైడ్ వేర్ హౌసింగ్ కాంప్లెక్సు లు / టెర్మినల్స్ / రైల్వే ల నుంచి కౌలు కు తీసుకున్న స్థలాల లోనో లేదా ఇతరత్రా గా పొందిన స్థలాల లోనో మల్టిమోడల్ లాజిస్టిక్స్ హబ్స్ ను రూపొందించాలని, వాటిని అభివృద్ధిపరచాలని 'రైల్ సైడ్ వేర్ హౌస్ కంపెనీ లిమిటెడ్' (సిఆర్ డబ్ల్యుసి) పేరు తో 2007వ సంవత్సరం లో జులై 10 న సిడబ్ల్యుసి ని ఒక వేరే అనుబంధ కంపెనీ గా ఏర్పాటు చేశారు. సిఆర్ డబ్ల్యుసి కొద్ది మంది తో పనిచేస్తున్న చిన్నపాటి సంస్థ. దీనిలో ఉద్యోగులు 50 మంది, అవుట్ సోర్సింగ్ పద్ధతి లో పనిచేస్తున్న సిబ్బంది 48 మంది ఉన్నారు. ప్రస్తుతానికి, ఇది దేశవ్యాప్తం గా 20 ల్ సైడ్ వేర్ హౌస్ లను నడుపుతోంది. 2020 వ సంవత్సరం మార్చి 31 నాటికి ఈ కంపెనీ నికర విలువ (చెల్లించిన మూలధనం, ఫ్రీ రిజర్వు లు కలుపుకొని) 137.94 కోట్ల రూపాయలుగా ఉంది. ఆర్ డబ్ల్యుసి లను దిద్ది తీర్చడంలోను, వాటి ని నిర్వహించడం లోను సిఆర్ డబ్ల్యుసి ప్రావీణ్యాన్ని సాధించి మంచి పేరు ను తెచ్చుకొంది. అయితే తగినంత మూలధనం లేకపోవడం తోను, రైల్వే మంత్రిత్వ శాఖ తో దీని అవగాహనపూర్వక ఒప్పంద పత్రం లో కొన్ని ప్రతిబంధకభరిత షరతులు ఉన్న కారణం గాను దీని వృద్ధి గతి ఆశించిన స్థాయి లో లేదు.

సిఆర్ డబ్ల్యుసి లో సిడబ్ల్యుసి ఏకైక వాటాదారు గా ఉంది. ఈ కారణం గా అన్ని ఆస్తులను, అప్పులను, హక్కులను, బాధ్యతల ను సిడబ్ల్యుసి కి బదలాయిస్తే రెండు కంపెనీల కు ఎలాంటి ఆర్థికపరమైన నష్టం ఉండదు, పైపెచ్చు ఈ నిర్ణయం వల్ల రెండు సంస్థల మధ్య ఒక మెరుగైనటువంటి కలయిక ఏర్పడగలదు. ఆర్ డబ్ల్యుసి ల కార్యకలాపాల నిర్వహణ ను, మార్కెటింగు ను నిభాయించడానికి గాను సిడబ్ల్యుసి ద్వారా 'ఆర్ డబ్ల్యుసి విభాగం' పేరు తో ఒక వేరే విభాగాన్ని రూపొందించడం జరుగుతుంది.

పన్నుల విషయంలో సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు వాటి వసూళ్ళలో కూడా సహాయం చేసుకోవడానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం

న్యూఢిల్లీ, జూన్ 24:పన్నుల విషయం లో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం తో పాటు వాటి వసూళ్ళ లో కూడా సహాయం చేసునకోవడానికి గాను భారతదేశాని కి, సెంట్ విన్సెంట్ ఎండ్ ది గ్రెనెడాయిన్స్ కు మధ్య ఒప్పందానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ఒప్పందం వివరాలు:

ఇది భారతదేశ గణతంత్రాని కి, సెంట్ విన్సెంట్ ఎండ్ ది గ్రెనెడాయిన్స్ కు మధ్య కుదిరిన ఒక కొత్త ఒప్పందం. రెండు దేశాల మధ్య ఇది వరకు అటువంటి ఒప్పదం ఏదీ లేదు.

ఈ ఒప్పందం ప్రధానం గా ఉభయ దేశాల మధ్య సమాచార ఆదాన ప్రదానానికి మార్గాన్ని సుగమం చేయాలని, అలాగే పన్ను క్లెయిము ల సేకరణ లో ఒక దేశాని కి మరొక దేశం సహాయాన్ని అందించుకోవాలని ప్రతిపాదిస్తోంది.

విదేశం లో పన్నుల పరిశీలన తాలూకు నిబంధనలు కూడా ఈ ఒప్పందం లో ఉన్నాయి. ఈ నిబంధన లు ఒక దేశం ఇతర దేశం ప్రతినిధుల ను తన భూభాగం లోకి (దేశీయ చట్టాల ప్రకారం వీలు ఉన్నంత మేరకు) ప్రవేశించి వ్యక్తుల తో భేటీ కావడానికి, పన్నుల రికార్డుల ను పరిశీలించడానికి అనుమతి ని ఇస్తాయి.

ప్రభావం:

భారత గణతంత్రాని కి, సెంట్ విన్సెంట్ ఎండ్ ది గ్రెనెడాయిన్స్ కు మధ్య ఒప్పందం బ్యాంకు ల, ఇతర ఆర్థిక సంస్థ ల ద్వారా అందజేయబడే చట్టపరమైన, ప్రయోజనకారక యాజమాన్యానికి సంబంధించిన సమాచారం కలిసి ఉంటుంది. ఇది రెండు దేశాల మధ్య పన్ను క్లెయిము ల సేకరణ లో నూ సహకారానికి వీలు ను కల్పిస్తుంది. ఈ ప్రకారం గా, ఇది విదేశం లో పన్నుల ఎగవేత పై, పన్నుల చెల్లింపు బాధ్యత నుంచి తప్పించుకోవడం (వీటి వల్లనే లెక్కలలోకి రాని నల్ల ధనమంటూ పోగుపడుతోంది) పై పోరాడాలన్న భారతదేశ నిబద్ధత ను పటిష్ట పరచనుంది.

పూర్వరంగం:

సెంట్ విన్సెంట్ ఎండ్ ది గ్రెనెడాయిన్స్ తో ఇదివరకు భారతదేశాని కి ఎలాంటి ఒప్పందమూ లేదు. మరి భారతదేశం చాలా కాలం గా ఈ ఒప్పందం కోసం సంప్రదింపుల ను జరుపుతూ వచ్చింది. ఎట్టకేలకు, సెంట్ విన్సెంట్ ఎండ్ ది గ్రెనెడాయిన్స్ భారతదేశం తో ఈ ఒప్పందానికి తుదిరూపు ను ఇవ్వడం పట్ల అంగీకారం తెలిపింది. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య మిగిలిన ట్యాక్స్ క్లెయిము ల సేకరణ కు సమాచారం పరస్పర అందజేత తో పాటు సహాయాన్ని అందించుకొనే మాధ్యమం ద్వారా ఇరు దేశాల మధ్య పన్ను ల సంబంధి సహకారాన్ని కూడా పెంపొందించనుంది.

గత సంవత్సరం సంబంధిత కాలంతో పోలిస్తే ఈ ఏడాది 12% అధికంగా గోధుమలు సేకరించబడ్డాయి

న్యూఢిల్లీ, జూన్ 24:ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్ఎంఎస్ 2021-22లో గోధుమల సేకరణ సజావుగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు (22.06.2021 వరకు) 432.19 ఎల్ఎమ్‌టి గోధుమలు సేకరించబడ్డాయి (ఇది గతం కంటే అత్యధికం. ఎందుకంటే ఇది మునుపటి గరిష్ట 389.92 ఎల్ఎమ్‌టిని మించిపోయింది. గత ఏడాది కొనుగోలు 385.60 ఎల్ఎమ్‌టిలు. ఇక రాజస్థాన్‌లో గోధుమల సేకరణ గతంలో ఎప్పుడూ లేని విధంగా 22.85 ఎల్ఎమ్‌టికి చేరుకుంది.ఇప్పటికే జరుగుతున్న ఆర్ఎంఎస్ సేకరణ కార్యకలాపాల వల్ల సుమారు 48.96 లక్షల మంది రైతులు ఎంఎస్‌పి ద్వారా రూ 85,356.90 కోట్లు లబ్ధి పొందారు.వివిధ రాష్ట్రాల్లో ఖరీఫ్ 2020-21లో వరి సేకరణ సజావుగా కొనసాగుతోంది. 848.08 ఎల్ఎమ్‌టిల వరి (22.06.2021 వరకు ఖరీఫ్ సాగు 707.67 ఎల్ఎమ్‌టి మరియు రబీ సాగు 140.41 ఎల్ఎమ్‌టిలను కలిగి ఉంది) గత సంవత్సరం 750.11 ఎల్ఎమ్‌టి కొనుగోలుతో పోలిస్తే ఇది అధికం.

ఇప్పటికే జరుగుతున్న కెఎంఎస్ సేకరణ కార్యకలాపాల నుండి సుమారు 125.19 లక్షల మంది రైతులు రూ. 1,60,116.84 కోట్లు లబ్ధి పొందారు. వరి సేకరణ కూడా ఎప్పటికప్పుడు ఉన్నత స్థాయికి చేరుకుంది. ఇది కెఎంఎస్ 2019-20లో మునుపటి గరిష్ట స్థాయి 773.45 ఎల్ఎంటిను అధిగమించింది.

ధరల మద్దతు పథకం ప్రకారం తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, గుజరాత్, హర్యానా, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రతిపాదన ఆధారంగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2020-21 ఉ రబీ మార్కెటింగ్ సీజన్ 2021 మరియు సమ్మర్ సీజన్ 2021 యొక్క 108.42 ఎల్ఎంటి పప్పు ధాన్యాలు మరియు నూనె గింజలను కొనుగోలు చేయడానికి అనుమతి లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాల నుండి 1.74 ఎల్ఎంటి కొప్రా(శాశ్వత పంట) కొనుగోలుకు అనుమతి ఇవ్వబడింది. ఇతర రాష్ట్రాలు / యుటిల నుండి పప్పుధాన్యాలు, నూనెగింజలు మరియు కొప్రాలను పిఎస్ఎస్ క్రింద సేకరించే ప్రతిపాదనలను స్వీకరించినప్పుడు కూడా ఆమోదం లభిస్తుంది. తద్వారా ఈ పంటల యొక్క ఎఫ్ఏక్యూ గ్రేడ్‌గ్రేడ్ సేకరణను 2020-21 సంవత్సరానికి రైతులు, సెంట్రల్ నోడల్ ఏజెన్సీలు రాష్ట్ర నామినేటెడ్ ప్రొక్యూర్ ఏజెన్సీల ద్వారా సంబంధిత రాష్ట్రాలు / యుటిలలో నోటిఫైడ్ హార్వెస్టింగ్ కాలంలో మార్కెట్ రేటు ఎంఎస్పి కంటే తక్కువగా ఉంటే నోటిఫైడ్ ఎంఎస్పి వద్ద రిజిస్టర్డ్ నుండి నేరుగా పొందవచ్చు.

22.06.2021 వరకు ప్రభుత్వం తన నోడల్ ఏజెన్సీల ద్వారా ఎంఎస్‌పి విలువ ద్వారా 8,95,855.36 మెట్రిక్ టన్నుల పెసర, మినప, కంది, గ్రామ్, మసూర్, వేరుశనగ , సన్‌ఫ్లవర్, ఆవాలు సోయాబీన్‌లను ఖరీఫ్ 2020-21 ఉ రబీ 2021 కింద తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ, హర్యానా, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో కొనుగోలు చేశాయి. తద్వారా 5,37,054 మంది రైతులకు రూ. 4,668.57 కోట్ల లబ్ధి చేకూరుతోంది.

అదేవిధంగా ఎంఎస్‌పి విలువ రూ .52.40 కోట్లు కలిగిన 5,089 మెట్రిక్ టన్నుల కొప్రా (శాశ్వత పంట) 2020-21 పంటల కాలంలో కర్ణాటక, తమిళనాడులలోని 3,961 మంది రైతులకు లబ్ధి చేకూర్చారు. 2021-22 సీజన్ కొరకు తమిళనాడు నుండి 51,000 మెట్రిక్ టన్నుల కొప్రా కొనుగోలుకు అనుమతి ఇవ్వబడింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన తేదీ నుండి సేకరణ ప్రారంభమవుతుంది.

పప్పుధాన్యాలు మరియు నూనె గింజల రాక ఆధారంగా ఆయా రాష్ట్రాలు నిర్ణయించిన తేదీ నుండి సంబంధిత రాష్ట్ర / యుటి ప్రభుత్వాలు సేకరణ ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాయి.

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన(పీఎం-జీకేఏవై)ను జూలై నుంచి నవంబర్ వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, జూన్ 24:దేశంలోని పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ ప్యాకేజీ కింద.. 2020, ఏప్రిల్?నవంబర్ కాలానికిగాను 2013, జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని లబ్ధిదారులందరికీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజనను ప్రకటించింది. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని సుమారు 80కోట్ల మంది లబ్ధిదారులకు ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 8 నెలలపాటు 5 కిలోల ఆహార ధాన్యాలను(గోధుమలు లేదా బియ్యం) ఉచితంగా కేటయించారు. కోవిడ్?19 సంక్షోభం కారణంగా ఆర్థికంగా నష్టపోయిన పేదలకు, అణగారిన వర్గాలకు ఆహార భద్రతపై కల్పిస్తున్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన 2020(ఏప్రిల్?నవంబర్) కింద 321 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించారు. 305 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్రాలకు చేరవేయగా.. అందులో 298 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం.. అంటే, కేటాయించిన మొత్తం ధాన్యంలో 93 శాతం ధన్యం దేశవ్యాప్తంగా పంపిణీ చేయబడింది.

2021లోనూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న కరోనా మహమ్మారి నేపథ్యంలో ఆర్థికంగా నష్టపోయిన కారణంగా భారత ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజనను కొంతకాలం.. అంటే 2021, మే నుంచి 2021, జూన్.. రెండు నెలల కాలానికి రూ. 26,602 కోట్ల రూపాయలతో గతసంవత్సరలో అమలు చేసినట్లుగానే ఈ ఏడాది కూడా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం మొత్తం 79 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల కేటాయింపు జరిగింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన 2021(మే, జూన్) కింద కేటాయించిన మొత్తంలో 96 శాతం.. అంటే 76 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చేరాయి. వీటితోపాటు నెలవారీ కేటాయింపులోభాగంగా కేటాయించిన 35 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల్లో 23 లక్షల మెట్రిక్ టన్నులు.. అంటే సుమారు 53 శాతం ఆహార ధాన్యాలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పంపిణీ జరిగింది. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని సుమారు 80కోట్ల మంది లబ్ధిదారులు మే, జూన్ 2021... రెండునెలలపాటు అదనంగా ఐదు కిలోల ఆహార ధాన్యాలు(బియ్యం లేదా గోధుమలు) పొందుతున్నారు.

దేశవ్యాప్తంగా కొనసాగుతున్న కోవిడ్ 19 మహమ్మారి పరిస్థితిని సమీక్షించి, సంక్షోభ సమయంలో పేదలు, అవసరార్థులకు సహాయం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 7, 2021లో జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో.. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజనను 2021, నవంబర్లో వచ్చే దీపావళి వరకు .. ఐదు నెలలపాటు పొడగిస్తున్నట్లు ప్రకటించారు. దేశంలోని జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని సుమారు 80కోట్ల లబ్ధిదారులకు అదనంగా 5 కిలోల ఆహార ధాన్యాలు(బియ్యం లేదా గోధుమలు)ను అందజేస్తారు. రూ.67,266 కోట్ల అంచనా వ్యవయంతో 204 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తారు. జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోని లబ్ధిదారులకు అందజేసే నెలవారీ కేటాయింపులకు ఇది అదనం. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన కింద జరుపుతున్న ఈ అదనపు కేటాయింపు ఖర్చును.. అంతర్రాష్ట్రీయ రవాణా, డీలర్ల మార్జిన్సహా మొత్తం వ్యయాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పంచుకోకుండా మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

సీఎం జగన్‌కు రఘురామ మరో లేఖ

అమరావతి, జూన్ 24:నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు సీఎం జగన్‌కు గురువారం నాడు మరో లేఖ రాశారు. ఏపీ పోలీస్ కంప్లెయింట్స్ అథారిటీ (పీసీఏ) ఛైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ వి.కనగరాజు నియామకాన్ని రఘురామ తప్పుబట్టారు.

చట్టబద్ధమైన పోస్టులో వయస్సు సడలింపుతో నియమించడం తగదని జగన్‌కు హితవు పలికారు. 65 ఏళ్ల వయసు కంటే తక్కువ వయసు వారు మాత్రమే సదరు పదవికి అర్హులన్నారు. జస్టిస్ కనగరాజును నియమించేందుకు ప్రణాళిక ప్రకారమే నిబంధనలు సవరించారన్నారు. 2020 ఏప్రిల్‌లో ఎస్ఈసీగా కనగరాజును నియమించారని, నెలలోపే ఆయన నియామక ఆదేశాలను హైకోర్టు కొట్టివేసిన విషయాన్ని రఘురామ లేఖలో గుర్తుచేశారు.

పరీక్షల నిర్వహణ విషయంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం

అమరావతి, జూన్ 24:ఏపీలో టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జూలై చివరివారంలో పరీక్షలు నిర్వహిస్తామని అఫిడవిట్‌లో చెప్పారని, దీనిపై పక్కా సమాచారం ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది. అఫిడవిట్‌లో పక్కా సమాచారం ఎక్కడా కనిపించలేదని, పరీక్షల నిర్వహణపై 15 రోజులు ముందుగా చెప్తామని అఫిడవిట్‌లో చెప్పారని సుప్రీంకోర్టు పేర్కొంది. 15 రోజుల సమయం సరిపోతుందని ఎలా చెబుతారని కోర్టు ప్రశ్నించింది. పరీక్షల నిర్వహణ సిబ్బంది వివరాలు ఏవీ ఇవ్వలేదని, ప్రభుత్వమే అన్నిరకాల లాజిస్టిక్ వసతులు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

విద్యార్థులతో పాటు సిబ్బంది రక్షణ బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఒకవేళ పరీక్షలు నిర్వహిస్తే, దాని వల్ల ఒక్కరు మరణించినా.. కోటి పరిహారం ఇవ్వాలని కోర్టు తన తీర్పులో హెచ్చరించింది. కొన్ని రాష్ట్రాలు ఇలాంటి నిబంధన పాటిస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం చెప్పింది. ఏపీలో బోర్డు పరీక్షలను రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టు ఈ హెచ్చరిక చేసింది.

గాలి, వెలుతురు ఉండే గదుల్లో పరీక్షలు నిర్వహించే విషయంపై వివరాలు లేవని, లెక్కల ప్రకారం చూస్తే సుమారు 28 వేల గదులు అవసరమవుతాయని కోర్టు అభిప్రాయపడింది.

రెండో దశలో ఎలాంటి పరిస్థితి వచ్చిందో కళ్లారా చూశామని, ఒక్కో గదిలో 15, 20 మంది ఎలా సాధ్యమవుతుందని ఏపీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 34 వేలకుపైగా గదులు అవ

మార్గదర్శకాలకు అనుగుణంగా మొదటి రోజున వేసిన టీకాలలో ఒక్క గ్రామీణ భారత్ లో 64 శాతం వాక్సిన్ డోసులు

న్యూఢిల్లీ, జూన్ 24:సవరించిన మార్గదర్శకాలు అమల్లోకి వచ్చిన మొదటి రోజు, సోమవారం (జూన్ 21, 2021) చేసిన మొత్తం కోవిడ్-19 టీకాలలో 63.68 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే వేశారు. ఒక రోజూ వేసిన మొత్తం వ్యాక్సిన్ మోతాదులలో, 56.09 లక్షల టీకాలు గ్రామీణ టీకా కేంద్రాలలో ఇవ్వగా, పట్టణ ప్రాంతాల్లో 31.9 లక్షల మందికి టీకాలు వేశారు.

ఢిల్లీలో మంగళవారం జరిగిన కోవిడ్-19 మీడియా సమావేశంలో ప్రసంగించిన నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వి.కె.పాల్, టీకా గ్రామీణ కవరేజీపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. "గ్రామీణ కవరేజ్ ఉద్ధృతంగా ఉంది, మంచి నిష్పత్తిలో ఉంది. సోమవారం (జూన్ 21, 2021) నుండి టీకా సంఖ్యలు దేశంలోని గ్రామీణ-పట్టణ జనాభా విభాగానికి అనులోమానుపాతంలో ఉన్నాయి. గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాలకు టీకా డ్రైవ్‌ను తీసుకెళ్లడం సాధ్యమని ఇది రుజువు చేస్తుంది "

గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి టీకా కవరేజ్ సాధ్యమే

టీకా కేంద్రాలలో 71 శాతం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని, గత కొన్ని వారాలలో నిర్వహించిన మొత్తం టీకాల్లో సగానికి పైగా గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని డాక్టర్ పాల్ తెలిపారు. "ఐటి వ్యవస్థ వాడకం పెరగడం, టీకా వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు ప్రజలు దీనిని అంగీకరించడం, గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ టీకాలు తీసుకోవడంతో, మేము మరింత విశ్వాసం పొందుతున్నాము మరియు గ్రామీణ ప్రాంతాలను పూర్తిగా కవర్ చేయడం సాధ్యమవుతుందని ఆశిస్తున్నాము." కోవిన్ ప్లాట్‌ఫామ్‌లో సోమవారం ఇంత పెద్ద సంఖ్యలో వ్యాక్సిన్ మోతాదులను (88.09 లక్షలు) ఇస్తున్నప్పుడు ఎటువంటి అవాంతరాలు కనిపించలేదని ఆయన గుర్తించారు.

కొత్త టీకా డ్రైవ్‌లో ప్రభుత్వ కేంద్రాలు పెద్ద పాత్ర పోషించాయని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. "జూన్ 21, 2021 న 92 శాతం వ్యాక్సిన్ మోతాదులను ప్రభుత్వ కేంద్రాల నుండి అందించారు. ఇది మన ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలం, స్థితిస్థాపకత మరియు చేరుకోవడం గురించి ఒక ఉదాహరణ." కోవిడ్-19 టీకా కార్యక్రమంలో సార్వత్రిక రోగనిరోధకత కార్యక్రమాలను అమలు చేసిన అనుభవాలు కీలకం".అని డాక్టర్ పాల్ అన్నారు. టీకాలు వేయడానికి ఎక్కువ మంది మహిళలను ప్రేరేపించాల్సిన అవసరం ఉందినన్న వ్యాక్సిన్ అందుకున్న వారిలో 46 శాతం మంది మహిళలు ఉండగా, 53 శాతం మంది పురుషులు ఉన్నారని డాక్టర్ పాల్ గుర్తించారు. "లింగ-అసమతుల్యతను ఉన్న అన్ని ప్రదేశాలలో మనం సరిదిద్దుకోవాలి. టీకాలు వేయడానికి ఎక్కువ మంది మహిళలను ముందుకు తీసుకురావాలి." అని డాక్టర్ పాల్ తెలిపారు.

మేడారం జాతరకు జాతీయ పండుగగా గుర్తించాలంటూ కేంద్రానికి వినతి

హైదరాబాద్ , జూన్ 24:ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అయిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని తెలంగాణ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కవిత, బండా ప్రకాశ్, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి ప్రహ్లాద్‌సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. నిన్న ఢిల్లీ వెళ్లిన వీరంతా మంత్రిని కలిసి విన్నవించారు.ములుగు జిల్లా పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో వారసత్వ కట్టడంగా గుర్తించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా చారిత్రక సంపదను చాటే రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాలో చేర్చేందుకు అవసరమైన పూర్తి సమాచారాన్ని అందజేసింది. అలాగే, రెండేళ్ల కోసారి జరిగే మేడారం జాతరకు ప్రభుత్వం రూ. 200 కోట్లు వెచ్చిస్తోందని, కేంద్రం నుంచి కూడా కొన్ని నిధులు ఇవ్వాలని మంత్రిని కోరారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, జూన్ 24(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపురెడ్డి అనే కాంగ్రెస్ నాయకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను గురువారం పీసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆది శ్రీనివాస్ పరామర్శించారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మృతుడు కుమారుడు ఆదిరెడ్డికి ధైర్యం చెప్పారు, కాంగ్రెస్ పార్టీకి బాపురెడ్డి చేసిన సేవలను కొనియాడారు, బాపురెడ్డి తాను జడ్పిటిసి గా, ఎంపీపీ పని చేసినప్పుడు జ్ఞాపకాలను గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, సింగిల్విండో మాజీ చైర్మన్ ముకుందరెడ్డి, మాజీ సర్పంచులు కటకం మల్లేశం, ఎనగంటి శంకర్, నాయకులు ముక్కు మల్లారెడ్డి, ఏనుగుల లచ్చి రెడ్డి, రాజ మల్లయ్య, గంప పవన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

మానవత్వం చాటిన పోలీస్ అధికారులు

నల్లగొండ, జూన్ 24:: 1990 బ్యాచ్ పోలీస్ అధికారులు మానవత్వంతో తోటి బ్యాచ్ మేట్ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యాన్ని ఇవ్వడం ఎంతో అభినందనీయమని డీఐజీ ఏవీ రంగనాథ్ అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో 1990 బ్యాచ్ కు చెందిన పోలా ప్రభాకర్ మునుగోడు పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, వారి కుటుంబానికి 1990 బ్యాచ్ మేట్స్ అందరూ కలిసి లక్ష రూపాయలను ప్రభాకర్ కుటుంబానికి అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం నిరంతర సవాళ్లతో కూడుకున్నదన్నారు. ఎన్నో రకాల వత్తిడుల మధ్య విధి నిర్వహణ చేస్తూ ప్రజల రక్షణ కోసం పని చేస్తున్నారన్నారు.

అనారోగ్య సమస్యలతో మృతి చెందిన ఏఎస్ఐ ప్రభాకర్ కుటుంబానికి తోటి బ్యాచ్ మేట్స్ అందరూ మానవత్వంతో ఆయన కుటుంబానికి అండగా నిలవడం ఎంతో గర్వకారణమని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. గోపి రెడ్డి మాట్లాడుతూ.. పోలీసుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో పోలీసుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు.

కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్మద, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, 1990 బ్యాచ్ కు చెందిన బి. జయరాజ్, యాదగిరి, సోమయ్య, జలీల్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక శాఖ కేంద్ర సలహా మండలి సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర సాంస్కృతిక మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 24:ఈ సమావేశంలో భాగంగా ముందుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన, కొనసాగుతున్న వివిధ కార్యకలాపాలను గురించి, భారతదేశ స్వాతంత్ర్య 75 ఏండ్ల వేడుక "ఆజాది కా అమృత్ మహోత్సవ్" నిర్వహణను గురించి చర్చలు జరిపారు. సీఏబీసీ బోర్డు సభ్యులు వివిధ కార్యకలాపాలను గురించి తెలుసుకున్నారు. ఈ విషయంలో.. వారి తమ విలువైన సలహాలను పంచుకున్నారు. ఈ సమావేశం సందర్భంగా, కళలు, సంగ్రహాలయాలు, సాంస్కృతిక ప్రదేశాలు, వివిధ రకాల అకాడమీలకు చెందిన కార్యకలాపాలు, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిధులు సమకూర్చే జ్ఞాన సంస్థల వంటి విషయాలను గురించి.. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ రకాల కార్యకలాపాల గురించి సమగ్రంగానూ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో భాగంగా.. ఇటీవలి సంవత్సరాలలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా చేపట్టిన వివిధ రకాల కార్యకలాపాలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. చర్చ సందర్భంగా సభ్యులు.. కేంద్ర సాంస్కృతిక శాఖ వివిధ రకాల కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని, రూపొందించాలని, భారత సమాజంలోని వివిధ స్థాయిలలో సృజనాత్మకతపై దృష్టి పెట్టడానికి తోడు ప్రస్తుత ప్రాంతీయ కార్యక్రమాల ద్వారా నిర్లక్ష్యం చేయబడిన, జనజీవనంలో నిలబడలేని విధంగా ఉన్న వివిధ ప్రాంతాలలో సృజనాత్మకతపై దృష్టి పెట్టడానికి ప్రస్తుత విధాన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని కూడా సలహా ఇవ్వడం జరిగింది. కళాకారుల పని మరియు జీవన పరిస్థితులను చక్కదిద్దడానికి సంక్షేమ చర్యలు తీసుకోవడంలో కళాకారుల కేంద్రీకృత విధానాన్ని చాలా దగ్గరగా పర్యవేక్షించాలని సభ్యులు సిఫారసు చేశారు. సాంస్కృతిక మంత్రి సూచనలను స్వాగతించారు. భారతదేశం యొక్క గొప్ప సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం మరియు పరిరక్షించడం కోసం తగిన చర్యలు చేపడతామని సభ్యులకు కేంద్ర మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది. ముఖ్యంగా ఇప్పటి వరకు నిర్లక్ష్యానికి చేయబడిన మన వారసత్వ కళలను నిలబెట్టేందుకు గాను తగిన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చింది. ఈ సమావేశంలో సీఏబీసీ సభ్యులు డాక్టర్ అనుపమ హోస్కెరే, ప్రొఫెసర్ చందన్ కుమార్, డాక్టర్ చంద్ర ప్రకాష్, శ్రీ చేతన్ జోషి, శ్రీ రవీంద్ర బాజ్పాయ్, శ్రీ దేవేంద్ర శర్మ, వెన్ లామా చోస్పెల్ జోట్పా, శ్రీమతి మంజు బోరా, డాక్టర్ విక్రమ్ సంపత్, ప్రొఫెసర్ డాక్టర్ అచింత్యా బిస్వాస్, ప్రొఫెసర్ మిచెల్ డానినో, శ్రీ ఎస్. ఎన్. సేతురామ్, డాక్టర్ సరోజ్ రాణి, శ్రీ సహమ్షేర్ సింగ్ మన్హాస్, డాక్టర్ బి. ఆర్ మణి మరియు ప్రొఫెసర్ బసంత్ షిండే తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సాంస్కృతిక కార్యదర్శి, కమిటీ మెంబర్ కన్వీనర్ శ్రీ రాఘవేంద్ర సింగ్‌తో పాటుగా.. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

వారణాసిలో పి.ఎం.కె.కె.ని సందర్శించిన కేంద్రమంత్రి మహేంద్ర నాథ్ పాండే

న్యూఢిల్లీ, జూన్ 24:దేశంలోని 26 రాష్ట్రాల్లో ఉన్న 111 కేంద్రాల్లో ఈ శిక్షణా కార్యక్రమం మొదలైంది. ఈ శిక్షణా కేంద్రాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని ఆరోగ్య రక్షణ కేంద్రాల్లో సేవలందించేందుకు దాదాపు లక్షమంది నైపుణ్యం కలిగిన వారు త్వరలోనే అందుబాటులోకి వస్తారు. వివిధ రాష్ట్రాలనుంచి అందిన డిమాండ్ల మేరకు ఉద్యోగాల్లో ఉన్న సిబ్బందికి ఈ కేంద్రాల్లో దశలవారీగా శిక్షణ అందిస్తారు. కోవిడ్-19 నియమ నిబంధనలను, మార్గదర్శక సూత్రాలను అనుసరిస్తూ శిక్షణ నిర్వహిస్తారు. ఆరు రకాల ఈ స్వల్పకాల శిక్షణా కోర్సులను ఆరోగ్య రక్షణ రంగం నైపుణ్య మండలి (హెచ్.ఎస్.ఎస్.సి.) అతి తక్కువ వ్యవధిలో రూపొందించింది. ఆరోగ్య రక్షణ రంగానికి చెందిన నిపుణులతో హెచ్.ఎస్.ఎస్.సి. ఏర్పాటైంది. జాతీయ వొకేషనల్ విద్య, శిక్షణా మండలి (ఎన్.సి.వి.ఇ.టి.) ఆమోదంతో ఈ కోర్సులకు రూపకల్పన జరిగింది.

వారణాసిలోని పి.ఎం.కె.కె.ని సందర్శించిన సందర్భంగా కేంద్రమంత్రి డాక్టర్ మహేంద్ర సింగ్ పాండే మాట్లాడుతూ, కోవిడ్-19 దాడితో మనం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ళ నేపథ్యంలో సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఈ స్వల్పకాల శిక్షణా కోర్సు కార్యక్రమాన్ని రూపొందించుకోవడం ఒక ముందడుగని అన్నారు. "ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య రక్షణ రంగానికి సంబంధించిన ఉద్యోగాల్లోని యువతకు తగిన శిక్షణను అందిస్తాం. చెప్పారు. వైరస్ మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో పౌరులకు మరింత మెరుగైన సహాయం అందించేలా వారికి పటిష్టమైన శిక్షణ కల్పిస్తాం. మన వైద్యులపై, నర్సులపై పనిభారాన్ని తగ్గించడంలో, భవిష్యత్తులో యువతకు మరిన్ని మెరుగైన అవకాశాలను అందించడంలో ఈ శిక్షణ సహాయకారిగా ఉంటుందన్న విశ్వాసం ఉంది." అని ఆయన అన్నారు.

కోవిడ్-19 వైరస్ పై పోరాటంలో ఎన్నో సేవలందిస్తున్న లక్ష మందికిపైగా ఆరోగ్య నిపుణులకు వారి విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు, వారి నైపుణ్యాల స్థాయిని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. మౌలికమైన రక్షణ సహాయం, అత్యవసర రక్షణ సదుపాయం, ఆధునాతన చికిత్సా సదుపాయం, నమూనాల సేకరణలో సాయం, ఇంటివద్ద సంరక్షణ విధులు, వైద్య పరికరాలను అందించడం వంటి నూతన విధులకు కూడా ఈ శిక్షణ దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వల్పకాల శిక్షణ అనంతరం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఆసుపత్రులు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, నమూనా సేకరణ కేంద్రాల్లో పనిచేసేలా సిబ్బందికి మూడు నెలల ఉద్యోగ శిక్షణ కూడా ఉంటుంది.

శిక్షణ పొందిన లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున యోగ్యతా ధ్రువీకరణ పత్రం ప్రదానం చేస్తారు. అలాగే స్టైపెండ్, రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా, భోజనం, వసతి సదుపాయం కూడా ఉంటాయి. శిక్షణకు ఎంపికైన వారికి వ్యాక్సినేషన్, పి.పి.ఇ. కిట్లు, ప్రయాణానికి పాస్.లు అందించాలని ఆయా రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. శిక్షణలో నాణ్యత లక్ష్యంగా శిక్షణా కేంద్రాల్లో సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, శిక్షణా సామగ్రి వంటివన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం కోవిడ్.పై వివిధ రాష్ట్రప్రభుత్వాలు, జిల్లా పరిపాలనా యంత్రాంగాలు జరిపే పోరాటానికి ఎంతో సహాయకారిగా ఉంటుంది. అలాగే వైద్యులు, నర్సులపై పనిభారాన్ని గణనీయంగా తగ్గించేందుకు దోహదపడుతుంది.

బ్రిక్స్ గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ నిర్వహించిన ఎన్‌టీపీసీ



న్యూఢిల్లీ, జూన్ 24:కంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అతి పెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్‌టీపీసీ, గ్రీన్ హైడ్రోజన్ అంశంపై రెండు రోజుల కార్యశాలను నిర్వహించింది. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యంత ప్రాముఖ్యత, డిమాండ్ ఉంది. శక్తి సామర్థ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే వాహకంగా దీనిని భావిస్తున్నారు.

బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, ద.ఆఫ్రికా (బ్రిక్స్) దేశాల నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్రీన్ హైడ్రోజన్ విషయంలో వారి దేశాల్లో ప్రస్తుతమున్న పరిస్థితులను వివరించారు.

అగ్నెస్ ఎం.డా కోస్టా (గనుల మంత్రిత్వ శాఖ, బ్రెజిల్), కోవెలెవ్ ఆండ్రీ (రష్యన్ ఎనర్జీ ఏజెన్సీ, రష్యా), డా.ప్రకాష్ చంద్ర మైథాని, (శాస్త్రవేత్త, ఎంఎన్ఆర్ఈ), పు తియాన్యి

(నేషనల్ ఎనర్జీ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా), మక్‌గాబో హెచ్ సిరి (అంతర్జాతీయ సంబంధాలు, జాతీయ శక్తి విభాగంద. ఆఫ్రికా) ముఖ్య వక్తలుగా ఈ వెబినార్‌లో ప్రసంగించారు.

వెబినార్‌లో ప్రసంగించిన కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అలోక్ కుమార్, ప్రస్తుత నిబంధనలు పెట్టుబడులకు అనవసర అడ్డంకులు కాదని నిరూపించేలా ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి పనిచేయాలని అన్నారు. హైడ్రోజన్ సురక్షిత రవాణా, నిల్వ, ఉత్పత్తి స్థానానికి సంబంధించిన ధృవీకరణ పత్రం కలిగి ఉండటం కోసం పాటించే ఉమ్మడి అంతర్జాతీయ ప్రమాణాల నుంచి హైడ్రోజన్ వాణిజ్యం ప్రయోజనం పొందుతుందని చెప్పారు. ఈ అంశాలపై బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయగలవన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం, భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక నేషనల్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించిందని వెల్లడించారు. ప్రైవేటు రంగాన్ని కూడా కలుపుతూ, ఎరువుల సంస్థలు, శుద్ధి సంస్థల కోసం పారదర్శకంగా, పోటీ పద్ధతిలో హైడ్రోజన్ కొనుగోలు బాధ్యతలను ప్రవేశపెట్టడానికి ఈ మిషన్‌ను ప్రారంభించిందని వివరించారు.సమ్మిట్‌కు అందరికీ స్వాగతం పలికిన ఎన్‌టీపీసీ సీఎండీ శ్రీ గురుదీప్ సింగ్; సుస్థిర అభివృద్ధి, సమగ్ర ఆర్థికాభివృద్ధిపై ఐదు బ్రిక్స్ దేశాలు ఉమ్మడి అభిప్రాయాన్ని పంచుకుంటాయని చెప్పారు. ఇంధన సహకారాన్ని బలోపేతం చేయడం, అందరికీ అందుబాటు ధరల్లో నమ్మకమైన, సురక్షితమైన ఇంధనం అందేలా చూడడం బ్రిక్స్ దేశాల ఎజెండాలో ప్రాముఖ్యత గల వ్యూహాత్మక అంశమని అన్నారు.

హైడ్రోజన్ ఆర్థిక వ్యవస్థకు భారత్ మారడం వల్ల, హైడ్రో కార్బన్ ఇంధనాల దిగుమతిపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడమేగాక, ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని, హరితవాయు ఉద్గారాలను పూర్తిగా నిర్మూలిస్తుందని, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని గురుదీప్ సింగ్ వివరించారు.

కర్బన రహిత ఉద్గారాల నిర్ధరించేలా బ్రిక్స్ దేశాలు చర్యలు తీసుకోగలవు. ఎందుకంటే, అభివృద్ధి చెందుతున్న ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడానికి అయ్యే ఖర్చు అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఈ దేశాల్లో భిన్నంగా ఉంటుంది. కర్బన ఉద్గారాల నియంత్రణ ప్రపంచవ్యాప్తంగా సానుకూల ప్రభావం చూపుతుంది.

భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్ కార్యక్రమాల్లో ఎన్‌టీపీసీ ముందడుగులో ఉంటోంది. కర్బన ఉద్గారాల నియంత్రణ, హైడ్రోజన్ రంగాల్లో అధ్యయనాలు, ప్రయోగాలు చేస్తున్న ఎన్‌టీపీసీ, గ్రీన్ హైడ్రోజన్‌పై కొన్ని నమూనా ప్రాజెక్టులను కూడా చేపట్టింది.

స్థిరమైన ఇంధన సరఫరాను నిర్ధరించడంలో, శక్తి లభ్యత స్థాయిని పెంచడంలో, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడంలో గ్రీన్ హైడ్రోజన్‌కు అధిక సామర్థ్యం ఉంది. అందుకే గ్రీన్ హైడ్రోజన్ విషయంలో బ్రిక్స్ సహా అన్ని దేశాలకు అమిత ఆసక్తి ఉంది.

అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొన్న 42,28,802మంది పిల్లలు, 22,72,197 యువత, 17,37,440 గర్భస్థ, బిడ్డలకు పాలిస్తున్న తల్లులు

న్యూఢిల్లీ, జూన్ 24:ఈ నెల 21, 2021 అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా తమ మెరుగైన ఆరోగ్యం, సంక్షేమం కోసం మొత్తం 42,28,802 మంది పిల్లలు, 22,72,197 యువత, 17,37,440 గర్భస్థ, బిడ్డలకు పాలిస్తున్న మహిళలు యోగా మాడ్యూళ్ళలో పాల్గొన్నారు. మొత్తం 32 లక్షల మందికి పైగా క్షేత్రస్థాయి ఉద్యోగులు, 82 లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 22 లక్షల మందికి పైగా ప్రజలు యోగా వీడియోలు డౌన్‌లోడ్ చేసుకోగా, 29.18మంది ప్రజలు యోగా వీడియోలు ఫార్వార్డ్ చేయగా, 29.18 లక్షల ప్రజలు తమతమ రాష్ట్రాలు / యుటిలలో యోగా మాడ్యూళ్ళను సాధన చేశారు.

మహిళా, శిశు అభివృద్ధి శాఖ యోగాదినోత్సవాన్ని పాటించేందుకు, ప్రజారోగ్యం, సంక్షేమ దీర్ఘకాలిక లాభాలను పొందేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలను సమన్వయంతో పని చేయవలసిందిగా ఆదేశించింది. యోగ దినోత్సవ వేడుకలలో ఎక్కువమంది పాల్గొనేలా పలు కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర భాగస్వాములు చేపట్టారు.

ప్రస్తుతం కోవిడ్ -19 మహమ్మారి కారణంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో ఇళ్ళలోనే కాక అంగన్వాడీ కేంద్రాలలో కూడా సాధన చేశారు. క్షేత్రస్థాయి ఉద్యోగులు, ఈ కార్యక్రమానికి సంబంధించిన లబ్ధిదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు హాష్‌ట్యాగ్ చచ బి విత్‌యోగ బి ఎట్ హోంను మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.

ప్రజలు సామాజిక, డిజిటల్ వేదికలను గరిష్టంగా ఉపయోగించుకొని ఆన్‌లైన్ ద్వారా పాల్గొని అభ్యాసం చేసేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ ఐదు నిమిషాల ప్రోటోకాల్, కోవిడ్-19 పరిస్థితుల నివారణకు యోగా ప్రోటోకాల్, వత్తిడి నిర్వహణకు యోగా ప్రోటోకాల్, ఉద్యోగులకు, విద్యార్థులకు, కుటుంబానికి తదితరులకు యోగ అన్న శీర్షికలతో పలు లఘు వీడియోలను తయారు చేసింది. వివిధ యోగా మాడ్యూళ్ళలో స్వీయ అభ్యాసానికి, లబ్ధిదారులతో పంచుకోమని ఆదేశించవలసింది అన్ని రాష్ట్రాలు / కేంద్రప్రభుత్వ ప్రాంతాలకు విజ్ఞప్తి చేసింది.

ఆవిష్కరణల సహకారానికి బ్రిక్స్ దేశాల అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 24:ఆవిష్కరణలలో సహకారానికి బ్రిక్స్ దేశాలు 11వ బ్రిక్స్ ఎస్ ఐటి స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా అంగీకారానికి వచ్చాయి. భారత్ ప్రతిపాదించిన ఈ అంశాన్నిదీనిని విస్తృత కార్యచరణ ప్రణాళికగా రూపొందించేందుకు బ్రిక్స్ శాస్త్ర, సాంకేతిక, ఆవిష్కరణ వ్యవస్థాపకత (సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్ ఆంత్ర్యప్రెన్యూర్‌షిప్ - ఎస్‌టిఐఇపి) వర్కింగ్ గ్రూప్‌లో పరిగణిస్తారు.

బ్రిక్స్ శాస్త్ర, సాంకేతిక, ఆవిష్కరణ వ్యవస్థాపకత క్యాలెండర్ కార్యకలాపాల అమలును సమీక్షించేందుకు బ్రిక్స్ ఆవిష్కరణ సహకారం 2021-2022కు కాన్సెప్ట్ నోట్ ను, కార్యాచరణ ప్రణాళికను 22 జూన్ 2021న నిర్వహించిన సమావేశంలో చర్చించారు. బ్రిక్స్ యంగ్ సైంటిస్ట్స్ కాంక్లేవ్, బ్రిక్స్ సీనియర్ అధికారుల సమావేశం, బ్రిక్స్ శాస్త్ర, సాంకేతిక మినిస్టీరియల్ మీటింగ్, భారత సాంకేతికతలో బ్రిక్స్ భాగస్వామ్య సదస్సుతో పాటుగా 2021కి ప్రతిపాదనల ఆహ్వానాలు కూడా ఈ చర్చలో భాగం. ఈ సమావేశానికి బ్రిక్స్ శాస్త్రా సాంకేతిక మంత్రివర్గాల ప్రతినిధులు హాజరయ్యారు.

భారత శాస్త్ర, సాంకేతిక శాఖ నిర్వహించిన ఈ సమావేశానికి భారతదేశం తరఫున అంతర్జాతీయ సహకార సలహాదారు, అధిపతి అయిన సంజీవ్ కుమార్ వార్ష్నే అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి), కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మంత్రిత్వ స్థాయి సమావేశం, బ్రిక్స్ సదస్సు సహా వివిధ రంగాలకు సంబంధించిన సమావేశాల పరంపరలో భాగంగా దీనిని నిర్వహించారు.

జనవరి 2021 నుంచి బ్రిక్స్ అధ్యక్షత బాధ్యతలను చేపట్టిన భారత్ సెప్టెంబర్ 13 నుంచి 16, 2021న బ్రిక్స్ యంగ్ సైంటిస్ట్స్ కాంక్లేవ్ 6వ ఎడిషన్ ను నిర్వహించనుంది. భారతదేశం ప్రతిపాదించినట్టుగా ఈ సదస్సుకు ఇతివృత్తాలలో ఆరోగ్య సంరక్షణ, ఇంధన పరిష్కారాలు, బాహుశాస్త్రాంతర సైబర్ ఫిజికల్ సిస్టం ఉంటాయి. ఈ సదస్సుకు సంబంధించిన ప్రకటనను జులై మొదటివారంలో చేయనున్నారు.

రాష్ట్ర టూరిజం ప్రతిపాదనలపై కేంద్రం సానుకూల స్పందన

న్యూఢిల్లీ, జూన్ 24: తెలంగాణలో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టాల్సిందిగా రాష్ట్రం అందజేసిన ప్రతిపాదనలపై కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రామప్ప దేవాలయానికి యూనెస్కో గుర్తింపు, తదితర అంశాలపై విన్నవించేందుకు రాష్ట్ర ప్రతినిధుల బృందం ఢిల్లీలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా గురువారం కేంద్

హైదరాబాద్ నుండి మైక్రోసాఫ్ట్ శిఖరాగ్రం దాకా?!

(తెలుగు తేజం సిఈఓ సత్య నాదెళ్ల మైక్రోసాఫ్ట్ చైర్మన్‌గా ఎన్నికైన శుభసందర్భంగా)

19 ఆగష్టు 1967న హైదరాబాద్‌లో జన్మించిన నాదెళ్ల సత్యనారాయణ (సత్య) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1962 బ్యాచ్ ఐఏయస్ అధికారి బుక్కపురం (ఏపి) గ్రామవాసి నాదెళ్ల యుగంధర్ మరియు సంస్కృత ఉపన్యాసకురాలు పద్మావతి పుణ్యదంపతులకు జన్మించిన సత్యనారాయణ నాదెళ్ల హైదరాబాద్‌లోనే పుట్టి ఎదిగారు. కర్నాటక రాష్ట్ర మంగళూరు విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (1988), అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో యంయస్ కంప్యూటర్స్ (1990), మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగం చేస్తూనే చికాగో విశ్వవిద్యాలయంలో యంబిఏ (1996) పూర్తి చేశారు. 1990లో 'సన్ మైక్రోసిస్టమ్స్'లో టెక్నాలజీ విభాగంలో ఉద్రోగిగా చేరారు. 1992లో 'విండోస్ డెవలపర్'గా మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగపర్వం ప్రారంభించారు. వ్యాపార వాణిజ్యరంగాలకు ఉపయుక్తమయ్యే 'ఆపరేటింగ్ సిస్టమ్స్'లో తన ప్రతిభను కనబర్చి అందరి దృష్టిని ఆకర్షించడం ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న సత్య నాదెళ్ల 1999లో పదోన్నతిలో మైక్రోసాఫ్ట్ సెంట్రల్ స్మాల్ బిజినెస్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా, 2001లో మైక్రోసాఫ్ట్ బిజినెస్ సొల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, 2007లో మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డి ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా, 2011లో మైక్రోసాఫ్ట్ సర్వర్ అండ్ టూల్స్ బిజినెస్ విభాగానికి అధ్యక్షుడిగా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కంపెనీ ఆదాయాన్ని వి 19 బిలియన్లకు పెంచగలిగారు. అదే సమయంలో 'క్లౌడ్ కంప్యూటింగ్' విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా సేవలను విస్తరిస్తూ పలు విప్లవాత్మక టెక్నాలజీలకు బీజాలు నాటారు. అనుపమాను వివాహమాడిన సత్య నాదెళ్లకు ఒక కుమారుడు (దివ్యాంగుడు), ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అమెరికన్ మరియు ఇండియన్ కవిత్వాన్ని ఇష్టపడే సత్య నాదెళ్ల ఆత్మకథను 'హిట్ రిఫ్రెష్' పుస్తకాన్ని రచించారు.

04 ఫిబ్రవరి 2014న నాలుగు దశాబ్దాల ప్రపంచ ప్రఖ్యాత మైక్రోసాఫ్ట్ బహుళజాతి కంపెనీ 'చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్, సిఈఓ'గా అత్యంత ప్రతిష్ఠాత్మక బాధ్యతలు చేపట్టిన 3వ వ్యక్తిగా (బిల్ గేట్స్, స్టీవ్ బాల్మర్) చరిత్ర సృష్టించారు. సత్య నాదెళ్ల నేతృత్వంలో వి 7.2 బిలియన్ల నోకియా కంపెనీని విలీనం చేసుకోగలిగారు. 2016లో 'లింక్డ్‌ఇన్' సామాజిక మాధ్యమాన్ని సమర్థవంతంగా నిర్వహించ గలిగారు. అదే ఊపులో సత్య నాదెళ్ల నాయకత్వంలో మెజాంగ్, క్జమరిన్, గిట్‌హబ్ లాంటి కంపెనీలను మైక్రోసాఫ్ట్‌లో విలీనం చేయించగలిగారు. సత్య నాదెళ్ల అపూర్వ ప్రతిభను గుర్తించిన మైక్రోసాఫ్ట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 17 జూన్ 2021న ప్రతిష్ఠాత్మక మైక్రోసాఫ్ట్ 'చైర్మన్'గా (జాన్ థామ్సన్ తరువాత) కూడా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. హైదరాబాద్‌లో క్రికెట్ ఆడుతూ బ్యాంక్ ఉద్యోగిగా స్థిరపడాలని ప్రణాళికలు వేసుకున్న సత్య నాదెళ్ల ఉద్యోగ ప్రస్థానం ప్రముఖ ఐటి దిగ్గజం మైక్రోసాఫ్ట్ బహుళజాతి కంపెనీకి ఏకకాలంలో సిఈఓ మరియు చైర్మన్‌గా ఎదిగే అరుదైన అవకాశాన్ని పొందడం మన తెలుగు వారందరికీ గర్వకారణం.

సత్య నేతృత్వంలోకి మైక్రోసాఫ్ట్ సంస్థ ద్వారా ఆపిల్ ఐపాడ్ కోసం మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ఐఫోన్ అండ్ అండ్రాయిడ్ యాప్, విండోస్ 10 విడుదల, లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టమ్ ఆన్ అజూర్ క్లౌడ్, సర్ఫేస్ బుక్ మరియు కంపెనీ ప్రథమ లాప్‌టాప్ లాంటి అనేక విప్లవాత్మక ఐటి ఆధునిక ఆవిష్కరణలు చేసి కీర్తిని ఆర్జించారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రతిష్టను అనేక రెట్లు ఇనుమడింప చేస్తూ సత్య నాదెళ్ల 'లింక్డ్‌ఇన్', 'జెనిమాక్స్'లను మైక్రోసాఫ్ట్‌లో విలీనం చేయగలిగారు. సత్య నాదెళ్ల ప్రతిభను గుర్తించిన అంతర్జాతీయంగా 2018లో టైమ్స్ 100 ప్రతిభావంతుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. 2019లో 'ఫైనాన్సియల్ టైమ్స్ పర్సన్', ఫార్చూన్ మాగజీన్ 'బిజినెస్‌మెన్ ఆఫ్ ది ఇయర్', 'పరల్డ్స్ 30 బెస్ట్ సిఈఓ' జాబితాలో చోటు, 2020లో 'గ్లోబల్ ఇండియన్ బిజినెస్ ఐకాన్'గా ఇండియన్ బిజినెస్ లీడర్ అవార్డును పొందగలిగారు. సత్య నాదెళ్ల వార్షిక ఆదాయం వి 44.32 మిలియన్ డాలర్లు ఉన్నది. 46-సంవత్సరాల మైక్రోసాఫ్ట్ చరిత్రలో బిల్ గేట్స్ అనంతరం సిఈఓ మరియు చైర్మన్‌గా ఏకకాలంలో రెండు బాధ్యతలను స్వీకరించిన రెండవ వ్యక్తిగా 54-ఏండ్ల సత్య నాదెళ్ల తెలుగోడి సత్తాను చాటి మైక్రోసాఫ్ట్ శిఖరాగ్రానికి చేరిన సందర్భంగా ప్రతి భారతీయుడు, ముఖ్యంగా తెలుగువారందరూ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రపంచ కంపెనీల్లో ఆపిల్ తరువాత రెండవ స్థానంలో ఉన్న మైక్రోసాఫ్ట్ కంపెనీ సత్య నేతృత్వంలో దినదినాభివృద్ధి చెందుతూ అత్యుత్తమ కంపెనీగా అగ్రభాగాన నిలవాలని కోరుకుందాం. మాస్టర్ కార్డ్ సిఈఓ ఉ చైర్మన్ అజయ్ పాల్ సింగ్, ఐబియం సిఈఓ ఉ చైర్మన్ అరవింద్ కృష్ణ, గూగుల్ సిఈఓ సుందర్ పిచ్చయ్ లాంటి అగ్ర భారతీయ సంతతికి చెందిన ప్రపంచ స్థాయి ఐటి దిగ్గజాల సరసన నిలిచిన సత్య నాదెళ్ల ఎదిగిన తీరు, చూపిన టెక్నాలజీ సృజన, నాయకత్వ ప్రతిభ నేటి యువ భారతానికి నిత్య ప్రేరణ కావాలని కోరుకుందాం. ఆల్ ది బెస్ట్ టు నాదెళ్ల సత్య(నారాయణ).

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కోలుకున్న వారికి కొవిషీల్డ్ సింగిల్ డోస్ చాలు.. ఐసీఎంఆర్ సర్వే!

గువాహటి, జూన్ 24:: కోవిడ్-19 బారీన పడి కోలుకున్న వారికి కొవిషీల్డ్ వ్యాక్సిన్ సింగిల్ డోస్ సరిపోతుందని, రెండో డోస్ అవసరం లేదని భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) అధ్యయనంలో తేలింది. ఈశాన్య రాష్ట్రాలు, దిబ్రూగఢ్‌లో పరిశోధకులు జరిపిన అధ్యయనం ప్రకారం కోవిడ్-19 బారీన పడి ఇమ్యూనిటీ పొందిన వారికి సింగిల్ డోస్ కొవిషీల్డ్ సరిపడా భద్రత కల్పిస్తుందని ఈ అధ్యయనం పేర్కొంది.

మహమ్మారి నుంచి కోలుకున్న వారు వ్యాక్సిన్ రెండో డోస్ తీసుకోకుంటే దేశంలో వ్యాక్సిన్ల కొరత నివారణకు సహకరించిన వారవుతారని తెలిపింది. 18-75 ఏండ్ల లోపు స్త్రీ, పురుషులపై ఈ అధ్యయనం జరిగింది.

ఫస్ట్ డోస్ తీసుకున్న తర్వాత మాదిరిగా రెండో డోస్ తీసుకున్న వారిలో అత్యధికంగా యాంటీబాడీలు ఎదగలేదని ఈ అధ్యయనం నివేదికలు చెబుతున్నాయి. రెండు డోస్‌లు తీసుకున్న వారితో పోలిస్తే, కోవిడ్-19 నుంచి కోలుకున్న తర్వాత కోవిషీల్డ్ తొలి వ్యాక్సిన్ తీసుకున్న వారిలో ఐజీఈ యాంటీబాడీ అత్యధికంగా డెవలప్ అయిందని ఈ అధ్యయన నివేదిక తెలిపింది. తొలి డోస్‌కు 25-35 రోజుల ముందు.. రెండో డోస్ తీసుకున్న 25-35 రోజులకు యాంటీ బాడీలను పరీక్షించు కవాలని సూచించింది. ఈ అధ్యయనంలో కొవిషీల్డ్ వ్యాక్సిన్ తీసుకున్న 121 మంది పాల్గొన్నారు.

ఈ విషయమై వచ్చేవారం భారీ స్థాయిలో అధ్యయనాన్ని చేపట్టనున్నట్లు ఏఎంసీ పాథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాయత్రి గొగోయ్ పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో డాక్టర్ బిశ్వజ్యోతి బొర్కాకోటీ తోపాటు పరిశోధకులు మందాకిని దాస్ సర్మాహ్, చంద్రకాంత్ భట్టాచార్య, నర్గీస్ బాలి తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ నిబంధనలు పాటిద్దాం .. కరోనా నివారణకు కృషి చేద్దాం

-కోనరావుపేట ఎస్సై రాజశేఖర్

రాజన్న సిరిసిల్ల, జూన్ 24(నేటినిజం ప్రతినిధి): కోవి డ్ నిబంధనలు పాటిస్తూ కరోనా నివారణకు కృషి చేద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎస్సై రాజశేఖర్ అన్నారు . జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కళాబృందాలు వారు కోనరావుపేట మండల కేంద్రంలో ప్రజలకు కోవిడ్ నివారణపై అవగాహన,సైబర్ నేరాలపై మూడనమ్మకాల పై రోడ్డు ప్రమాదాల పై వివిధ ప్రాంతాలలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ఎస్ఐ రాజశేఖర్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ పాటించి కరోనా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పరిశుభ్రమైన మాస్కులు ధరించి ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు.. ఈ మహమ్మారి కరోనా వైరస్ సోకకుండాప్రతి ఒక్కరు మాస్కు ధరించాలని శానిటైజర్ లు వాడుతూ చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని బయటకు వెళ్లినప్పుడు భౌతిక దూరం పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కార్యక్రమాన్ని కార్యక్రమంలో టీమ్ ఇంచార్జ్ జి.సతీష్ చరణ్ , వేములవాడ .

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు

రాజన్న సిరిసిల్ల, జూన్ 24(నేటినిజం ప్రతినిధి): వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుమన్ మోహన్ రావు అన్నారు, చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులకు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా, విష జ్వరాలు రాకుండా పంచాయతీ కార్యదర్శులు. ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు,చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ మాట్లాడుతూ జూలై మొదటి వారంలో గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇందుకు గాను పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాలను, కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు, కరోనా విపత్తు సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన వైద్య సిబ్బందిని అభినందించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీరాములు, డీఎల్పీవో మల్లికార్జున్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్, చందుర్తి వైద్యాధికారి మసూద్ హమ్మద్ ఎన్ బి ఎం సురేష్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు,

వైద్య సిబ్బందికి సామాగ్రి పంపిణీ...

చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సిబ్బందికి మాస్కులు, సానిటైజర్లు, ఆక్సి మీటర్లు, జ్వర పరీక్ష యంత్రాలను జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు గురువారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది ఈ సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో చందుర్తి వైద్యాధికారి మసూద్ హమ్మద్ పాల్గొన్నారు,

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి హరీశ్‌రావు

మెదక్, జూన్ 24:: క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రమైన మెదక్‌లోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో మెదక్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింథటిక్ గ్రీన్ మ్యాట్స్‌ను ఏర్పాటు చేయగా.. గురువారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండోర్ స్టేడియం అభివృద్ధి కోసం మెదక్ ఎమ్మెల్యే పద్మాదే వేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నారని పేర్కొన్నారు.మెదక్ మున్సిపాలిటీ నిధుల నుంచి రూ.4 లక్షల 75వేలు మం జూరు చేశారని గుర్తు చేశారు. ఈ నిధులతో పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో మూడు కోర్టులకు యోనెక్స్ సింథటిక్ గ్రీన్ మ్యాట్స్, 3 ఉడెన్ కోర్టు మరమ్మతులు, 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా 50 మంది బ్యాడ్మింటన్ క్రీడాకారులు సేకరించిన రూ.3 లక్షల 40వేలతో జాతీయ స్థాయి పోటీలకు సరిపడా లైటింగ్, గ్యాలరీ, శాశ్వత వేదిక, స్టేడియం లోపల రంగులు వేయడం, 45 అడుగుల ఎత్తు గల నిచ్చెను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం మంత్రి షటిల్ ఆడారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పీఎన్ఆర్ స్టేడియం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్ రమేశ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎంసెట్ నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ, జూన్ 24:ఏపీ ఎంసెట్ నోటిఫికేషన్‌ను గురువారం నాడు మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. మెడికల్ పరీక్షలు నీట్ పరిధిలోకి వెళ్ళడంతో ఇంఓఅఇను ఇక నుంచి ఇంఖఅఇగా పిలవనున్నారు. ఇంఖఅఇ-2021 పరీక్షలు 2021, ఆగస్ట్ 19 నుంచి ఆగస్ట్ 29 వరకు జరపాలని ప్రతిపాదించారు. ఇంఖఅఇ ద్వారా ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ జూన్ 26, ఆన్‌లైన్ దరఖాస్తు చేయడానికి ఆలస్య రుసువు లేకుండా చివరి తేదీ: జులై 25. ఆలస్య రుసువుతో ఆన్‌లైన్ దరఖాస్తు చేయడానికి చివరి తేదీ ఆగస్ట్ 6 నుంచి ఆగస్టు10 వరకు రూ.1000, ఆగస్టు 11 నుంచి ఆగస్టు 15 వరకు ? రూ.5000, ఆగస్టు16 నుంచి ఆగస్టు 18 వరకు: రూ.10,000. కాగా ఆగస్టు 19 నుంచి 25 వరకు ఎంసెట్ జరగనుంది.

హుజురాబాద్‌లో కాషాయ జెండా!

న్యూఢిల్లీ, జూన్ 24:తెలంగాణ రాజకీయాలు హుజూరాబాద్ ఉప ఎన్నిక చుట్టూ తిరుగుతున్నాయి. మాజీ మంత్రి ఈటల రాజేందర్ రాజీనామాతో ఖాళీ అయిన హుజురాబాద్ సీటును దక్కించుకు నేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిసు న్నాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకు నేందుకు అధికార టీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇక, బీజేపీలో దుబ్బాక సీన్ ను మరోసారి రిపీట్ చేయాలని భావిస్తోంది. ఈటల గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకు న్న బీజేపీ.. ఆయన గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తోంది.ఇటీవల బీజేపీలో చేరిన ఈటల.. హుజురాబాద్ నిజయోకవర్గంలో నుడిగాలి పర్యటన చేస్తున్నారు. హుజురాబాద్ లో ఆత్మగౌరవమే గెలుస్తుందని.. కాషాయా జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈటలను మళ్లీ గెలిపించేందుకు బీజేపీ సర్వశక్తులు ఒడ్డుతోంది. పార్టీలో నేతలు ఈటలకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు.

ఈ క్రమంలో హుజూరాబాద్ లో బీజేపీ మండలాల ఇన్ చార్జ్‌ల సమావేశంలో దు బ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. హుజూరాబాద్ లో ఈటల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొన్న దుబ్బాకలో ఎలాంటి ఫలితం వచ్చిందో, రేపు హుజూరాబాద్ లోనూ అదే పునరావృతం అవుతుందని వ్యాఖ్యానించారు. అయితే, బీజేపీ శ్రేణులు దుబ్బాక కంటే కాస్త ఎక్కువే శ్రమించాల్సి ఉంటుందని రఘునందన్ రావు చెప్పారు. దుబ్బాకలో ఎన్నికల సందర్భంగా ఎదురైన పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొన్నామని, హుజూరాబాద్ లోనూ అందుకు మినహా యింపు కాదన్నారు. అయితే ఇక్కడ దుబ్బాక కంటే రెండు పనులు ఎక్కువే చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జోరు చూపించిన బీజేపీ.. హుజురాబాద్ లో ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

జియో 5జీ వచ్చేస్తుంది..!

న్యూఢిల్లీ, జూన్ 24:ఇండియాలో 5జీ నెట్వర్క్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారంతా. ఇప్పటికే మార్కెట్‌లోకి 5జీ స్మార్ట్‌ఫోన్లు వచ్చేశాయి. 5జీ నెట్వర్క్ వస్తుందన్న ముందుచూపుతో యూజర్లు 5జీ స్మార్ట్‌ఫోన్లు కొంటున్నారు. జియో 5జీ నెట్వర్క్ తీసుకొస్తామని ముకేష్ అంబానీ గతేడాది ప్రకటించడంతో జియో 5జీపై అంచనాలు పెరుగుతున్నాయి. అయితే త్వరలో జియో 5జీ నెట్వర్క్ తీసుకొస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముకేష్ అంబానీ తాజాగా ప్రకటించారు.

100 శాతం ఇండియాలోనే తయారైన జియో 5జీ సొల్యూషన్‌ను పరీక్షించామని ప్రకటించారు. ఈ పరీక్షలో 1జీబీపీఎస్ స్పీడ్‌ను విజయవంతం అందుకున్నట్లు ప్రకటించారు. జియో 5జీ నెట్వర్క్ లాంఛ్ చేసేందుకు రెగ్యులేటరీ అప్రూవల్స్ వచ్చాయని, 5జీ ఫీల్డ్ ట్రయల్స్ కోసం కసరత్తు చేస్తున్నామన్నారు. ఇండియాలో తామే మొదట 5జీ నెట్వర్క్ లాంఛ్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్యరంగంలో కూడా 5జీ ఉపయోగిం చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. దీంతో పాటు విద్యారంగంలో కూడా 5జీ సేవల్ని అందిస్తామన్నారు. రిలయెన్స్ ఫౌండేషన్ స్కూళ్లల్లో 5జీ నెట్వర్క్‌ను పరీక్షిస్తున్నామన్నారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ 44 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో, ఛైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ జియో, గూగుల్ భాగస్వామ్యంతో తయారు చేసిన కొత్త స్మార్ట్‌ఫోన్ జియోఫోన్ నెక్స్ట్‌ను ప్రకటించారు. కొత్త స్మార్ట్‌ఫోన్‌లో జియో, గూగుల్ ఫీచర్స్, యాప్స్ ఉంటాయి. ఈ ఆండ్రాయిడ్ ఆధారిత స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను జియో, గూగుల్ సంయుక్తంగా తయారు చేస్తాయి. సామాన్యుల కోసమే కొత్త స్మార్ట్‌ఫోన్‌ను తయారు చేసినట్లు ముఖేష్ అంబానీ ప్రకటించారు.

వ్యాక్సిన్ విధిగా తీసుకోండి..కోవిడ్ బారి నుండి కాపాడుకోండి..!

-బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమాల్ పిలుపు

కరీంనగర్ జూన్ 24(నేటినిజం ప్రతినిధి): కోవిడ్ రెండోదశ ఊహకు అందనంతగా నష్టం చేసిందని, దీనితో వేలాది మంది ప్రజలు ప్రాణాలు పిట్టల్లా రాలిపోయాయని,రాబోయే రోజుల్లో మూడో దశ విలయతాండవం చేయకముందే కోవిడ్ నుండి స్వీయ రక్షణ పొందేందుకు వ్యాక్సిన్ విధిగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమాల్ పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ రాష్ట్ర బిజెపి రథ సారథి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు వ్యాక్సినేషన్ పై ముస్లిం, మైనార్టీల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యాక్సిన్ తీసుకోవడంపై ముస్లిం మైనార్టీ ల్లో నెలకొన్న అపోహలు తొలగించటానికి మొదటగా తానే వ్యాక్సిన్ తీసుకున్నానని చెప్పారు.



ఎలాంటి అనుమానాలు లేకుండా ప్రతిఒక్కరూ దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

పేపర్ ప్యాకింగ్‌కు డాబర్ రెడ్ పేస్ట్ గుడ్ బై పర్యావరణ అనుకూల ప్యాకింగ్‌కు మద్దతు

హైదరాబాద్ , జూన్ 24: ఆయుర్వేద టూత్ పేస్ట్ బ్రాండ్ డాబర్ రెడ్ పేస్ట్ బయటి కాగిత ప్యాకింగ్‌ను తొలగించనున్నట్లు డాబర్ ఇండియా లిమిటెడ్, ఓరల్ కేర్ మార్కెటింగ్ హెడ్ హర్కావాల్ సింగ్ తెలిపారు. ఎన్విరాన్మెంట్ సస్టైనబిలిటీ మార్గంలో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. రిలయన్స్ రిటైల్ సంయుక్త చొరవతో వినూత్న కార్టన్ - రహిత పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ కీలకమైన ఆధునిక వాణిజ్య సంస్థలలో విడుదల చేయబడుతోందన్నారు. బయటి ప్యాకింగ్‌ను తొలగించడం ద్వారా సేవ్ చేసిన కాగితం చైల్డ్ రైట్స్ అండ్ యు (సీఆర్ వై) ద్వారా తక్కువ వయస్సు గల పిల్లలకు నోట్‌బుక్‌లను తయారు చేయడానికి ఉపయోగించనున్నామని పేర్కొన్నారు. డాబర్ రెడ్ పేస్ట్ సీఆర్‌వై తో కలిసి గివ్ అఫ్ ది కార్టన్, గివ్ మీ ఏ ఫ్యూచర్ అనే ప్రత్యేకమైన ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. ఇలా సేవ్ చేసిన కాగితం.. నోట్‌బుక్‌లు తయారు చేయడానికి ఉపయోగించనున్నట్లు తెలిపారు. లక్షా ఇరవై వేల మంది పిల్లలకు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు. 150 టన్నుల కాగితం పర్యావరణం నుంచి వ్యర్థాలను తొలగిస్తోందని తెలిపారు. డాబర్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ - పర్సనల్ కేర్ రాజీవ్ జాన్ మాట్లాడుతూ గ్రామీణ మార్కెట్ల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కాగితం రహిత ప్యాక్‌ను విడుదల చేస్తున్నామన్నారు. మార్కెట్లో ఏదైనా టూత్‌పేస్ట్ బ్రాండ్ చేసిన మొదటి దశలో.. డాబర్ రెడ్ పేస్ట్ కోసం కార్టన్ - రహిత ప్యాక్‌లను పర్యావరణ అనుకూల డిజైన్‌తో ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. డాబర్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్-పర్సనల్ కేర్ మిస్టర్ రాజీవ్ జాన్ అన్నారు. రిలయన్స్ రిటైల్ సీఈవో కిరాణా దామోదర్ మాల్ మాట్లాడుతూ ప్యాకేజింగ్‌లో కాగితం వాడకాన్ని తగ్గించడానికి ఈ స్టార్ట్ మార్గంలో డాబర్‌తో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. సూపర్ మార్కెట్, సూపర్‌ఆప్ దుకాణదారులు, పౌరులు హరిత ప్రయత్నాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వారు దీన్ని వెంటనే స్వాగతిస్తారని పేర్కొన్నారు. త్వరలో పరిశ్రమ వ్యాప్తంగా ఈ చిన్న అడుగు మార్గదర్శకంగా ఉంటుందని ఎదురు చూస్తున్నామని తెలిపారు. చైల్డ్ రైట్స్ అండ్ యు (సీఆర్‌వై) ప్రాంతీయ డైరెక్టర్ సోహామొయిత్రా మాట్లాడుతూ నాణ్యమైన విద్యను పొందడం పిల్లల హక్కు అని సీఆర్‌వై ఎల్లప్పుడూ నమ్ముతుందన్నారు. సీఆర్‌వై ప్రాజెక్ట్ గల ప్రాంతాల పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్యను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. మా నిబద్ధత గణనలను నెరవేర్చడంలో మాకు మద్దతుగా డాబర్ తీసుకున్న చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ దూరదృష్టి, విద్య పర్యావరణ సుస్థిరతను నిర్ధారించడంలో ఇది చాలా దూరం వెళుతుందన్నారు. ఈ ప్రచారం నిజంగా మన భవిష్యత్ తరానికి అంకితం చేయబడుతుందన్నారు. భవిష్యత్ తరాల కోసం డాబర్ అనేక పర్యావరణ సుస్థిరత కార్యక్రమాలను నడుపుతుంది. వీటిలో జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడం, పోస్ట్ - కన్స్యూమర్ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, ప్రాసెస్ చేయడం రీసైక్లింగ్ చేయడం, ఉత్పత్తి ప్యాకేజింగ్‌లో కాగితం వాడకాన్ని అంచనా వేయడం వంటివి ఉన్నాయి. ఈ చొరవ ఈ దిశలో ఒక అడుగు. కార్టన్ రహిత టూత్‌పేస్ట్ ప్యాక్‌లకు